


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 220, పేజీలు - 08

శుక్రవారం, జనవరి 23, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## నైనీ కోల్ బ్లాక్ టెండర్లపై

# కేంద్రం విచారణ

### - అక్రమాలు బయటపడతాయా.?

### - దర్యాప్తునకు ఇద్దరు అధికారుల్ని పంపుతున్న కిషన్ రెడ్డి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ టెండర్ల వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఈ టెండర్లలో భారీ అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఆయన ఆదేశాల మేరకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు చెందిన ఇద్దరు సంయుక్త కార్యదర్శి స్థాయి అధికారులు సింగరేణి ప్రధాన కార్యాలయానికి చేరుకుని విచారణ చేపట్టనున్నారు. ముఖ్యంగా సైట్ విజిట్ సర్టిఫికేట్ వంటి వివాదాస్పద నిబంధనలు ఎందుకు పెట్టారు? టెండర్ల ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగిందా? అనే అంశాలపై వీరు లోతుగా దర్యాప్తు చేయనున్నారు.

ఈ వ్యవహారంపై రాజకీయంగా తీవ్ర విమర్శలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే స్పందిస్తూ నైనీ కోల్ బ్లాక్ టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని సింగరేణి బోర్డును ఆదేశించారు. అక్రమాలకు తావులేకుండా, పారదర్శకత కోసం పాత టెండర్లను రద్దు చేసి, సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ నిబంధనలకు అనుగుణంగా కొత్తగా టెండర్లు పిలవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేబినెట్ మంత్రుల మధ్య వాటాల వివాదం వల్లే ఈ టెండర్లు రద్దయ్యాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తుండగా,

2లో..



## జమ్ముకశ్మీర్‌లో లోయలో పడిన

# ఆర్మీ వాహనం

### - ప్రమాదంలో 10 మంది సైనికులు మృతి



శ్రీనగర్ (ప్రశ్న న్యూస్) జమ్మూ కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పది మంది ఆర్మీ సిబ్బంది మరణించగా, మరో ఏడుగురు గాయపడ్డారు. భదేర్వా ప్రాంతంలో వారి వాహనం 200 అడుగుల లోతైన లోయలో పడిపోవడంతో ఈ దుర్ఘటన జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, బుల్లెట్‌ప్రూఫ్ ఆర్మీ వాహనంలో 17 మంది సిబ్బందిని ఎత్తైన ప్రాంతంలోని పోస్టుకు తరలిస్తుండగా, ఒక నిటారుగా ఉన్న రోడ్డు మార్గంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం కొండపై నుంచి జారిపడింది. పీటీఐ ప్రకారం, ఈ ఘటన భదేర్వా

2లో..

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో

# సంచలనం

### - కేటీఆర్‌కు సిట్ నోటీసులు


**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా బీఆర్ఎస్ నేతలకు వరుస నోటీసులు ఇస్తోంది సిట్. ఇటీవలే హరీశ్ రావుకు నోటీసులు ఇచ్చి విచారించిన సిట్ తాజాగా గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈమేరకు మాజీ మంత్రి కేటీఆర్‌కు 160 సీఆర్పీసీ కింద నంది నగర్‌లోని ఆయన నివాసంలో నోటీసులు అందజేశారు. బీఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం

2లో..



## పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి

### - దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డితో మంత్రి లోకేశ్ భేటీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,ఏపీ మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు.దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం

2లో..


# టాటా గ్రూప్ స్పీడ్ పెంచాలి

### - చైర్మన్ కు సీఎం విజ్ఞప్తి

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక పెట్టుబడులు, టాటా గ్రూప్ ప్రాజెక్టుల పురోగతి వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా ఈ ఏడాది ముఖ్యమంత్రి చేపట్టిన దావోస్ పర్యటనపై చంద్రశేఖరన్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. దావోస్ పర్యటనను ప్రపంచ పారిశ్రామిక రంగ పోకడలను అర్థం చేసుకునే కీలక వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. పారిశ్రామికవేత్తల ఆలోచనలు తెలుసుకోవడం, ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించడంలో ఈ పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఏపీని గ్లోబల్ బ్రాండ్?గా నిలబెట్టడంలో, కొత్త పాలసీలపై మార్కెట్ అంచనాలు తెలుసుకోవడంలో దావోస్ పర్యటన కీలక పాత్ర పోషించిందని సీఎం చెప్పారు.

#### ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు

2025 దావోస్ పర్యటనలో జరిగిన చర్చల ఫలితంగా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన విభిన్న సమావేశాల్లో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యవసాయం, టూరిజం వంటి రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న పురోగతిని ప్రపంచ సంస్థలకు వివరించామని తెలిపారు.



#### దిగ్గజ కంపెనీల ఆసక్తి

గతంతో పోలిస్తే భారత్ పట్ల ప్రపంచ దిగ్గజ కంపెనీల ఆసక్తి గణనీయంగా పెరిగిందని చంద్రబాబు పేర్కొన్నారు. యువశక్తి, సమర్థ నాయకత్వం, స్పష్టమైన పాలసీల కారణంగా నేడు భారత్?లో ప్రతి రంగంలో పెట్టుబడులకు విస్తృత

2లో..

## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు

# భారీ ఎదురుదెబ్బ

### - ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి

2లో..



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్

### - శివరాత్రికి ముందే కోటప్పకొండ కొత్త రోడ్డు ప్రారంభం

అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి భక్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. శివరాత్రి ఉత్సవాలలోపు రహదారి సౌకర్యం కల్పిస్తామన్న హామీని నెరవేరుస్తూ... కోటప్పకొండ - కొత్తపాలెం గ్రామాల మధ్య నిర్మించిన నూతన రహదారిని గురువారం ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. రూ.3.9 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో 8 కిలోమీటర్ల మేర ఈ రోడ్డును నిర్మించారు.కోటప్పకొండ క్షేత్ర దర్శనం అనంతరం కొండ దిగువన ఉన్న శివస్థూపం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఆ తర్వాత రోడ్డుపై కొంత

2లో..



## తెలంగాణలో బీసీ నేత సీఎం అయ్యే సమయం వస్తుంది

### - అవకాశం ఉన్న ప్రతి చోట బీసీలకు పదవులు ఇస్తున్నామన్న మహేశ్ గౌడ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ నేత ముఖ్యమంత్రి అయ్యే ఆ సమయం తప్పకుండా వస్తుందని అన్నారు. మున్ముందు బీసీలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని, అవకాశం ఉన్న ప్రతి చోట బీసీలకు పదవులు ఇస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు.కష్టపడి పనిచేస్తే ఎవరి వాటా వాళ్లకు దక్కుతుందని, దీనిని ఎవ్వరూ అడ్డుకోలేరని మహేశ్ గౌడ్ అన్నారు. రాబోయే రోజులు అన్నీ బీసీలవే అని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందన్నారు.ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ వ్యాఖ్యలకు ఆయన గట్టి కౌంటర్ ఇచ్చారు. దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేయడం దేశానికి మంచిది కాదని, కులం, మతం పేరుతో మన పిల్లలకు భవిష్యత్తు రాదని వ్యాఖ్యానించారు. రాముడు,

2లో..

# దావోస్‌లో మరో బిగ్ డీల్

### - ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ - 5 వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు

### - కొత్తగా 3 వేల మందికి ఉద్యోగాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సెంటర్ హబ్?గా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో భారీ విజయాన్ని అందుకుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం కీలక ఒప్పందం చేసుకుంది. నెదర్లాండ్?కు చెందిన ప్రముఖ సంస్థలు యూపీసీ రిన్యూవబుల్స్, వోల్ట్ డేటా సెంటర్స్ సంయుక్త భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ

2లో..



# ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా

### - స్పష్టం చేసిన మాజీ సీఎం జగన్



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గురువారం కీలక ప్రకటన చేశారు. తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, అప్పుడే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్

2లో..

# నైనీ కోల్ బ్లాక్ టెండర్లపై కేంద్రం విచారణ

ప్రభుత్వం మాత్రం కేవలం పారదర్శకత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతోంది.

### - సింగేరణి దోచుకుంటున్నారని కిషన్ రెడ్డి ఆరోపణలు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ అంశంపై ఘాటుగా స్పందించారు. సింగరేణిని కాంగ్రెస్ ప్రభుత్వం బంగారు బాతు లా వాడుకుంటోందని విమర్శించారు. టెండర్లలో అవకతవకలు జరిగాయని, దీనిపై సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయాలని ఆయన సవాల్ విసిరారు. జాతీయ స్థాయిలో బగ్గు టెండర్లలో ఎక్కడా లేని సైట్ విజిట్ నిబంధనను కేవలం కొంతమంది కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేందుకే ప్రవేశపెట్టారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రతినిధుల బఅందం ఇప్పుడు సింగరేణి రికార్డులను పరిశీలించి, అధికారుల నుంచి వివరణ కోరనుంది.

### - ఇప్పటికే టెండర్లు రద్దు చేసిన సింగరేణి

ప్రస్తుతానికి సింగరేణి యాజమాన్యం అధికారికంగా ఈ టెండర్ ప్రక్రియను నిలిపివేసింది. జనవరి 22 సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభం కావాల్సిన బిడ్డింగ్ ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. పాలనాపరమైన కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సింగరేణి పేర్కొన్నప్పటికీ, కేంద్రం పంపుతున్న విచారణ బఅందం ఇచ్చే నివేదిక ఆధారంగా ఈ వ్యవహారం తదుపరి మలుపు తిరిగే అవకాశం ఉంది.

# జమ్ముకశ్మీర్‌లో లోయలో పడిన ఆర్మీ వాహనం

చంబా అంతర్రాష్ట్ర రహదారి వెంబడి ఖన్నీ టాప్ వద్ద జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే ఆర్మీ, పోలీసులు సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టారు. నలుగురు సైనికులను ఘటనా స్థలంలోనే మరణించినట్లు ప్రకటించగా, మరో తొమ్మిది మందిని గాయాలతో బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురు సిబ్బందిని మెరుగైన వైద్యం కోసం ఉధంపూర్ మిలిటరీ ఆసుపత్రికి హెలికాప్టర్‌లో తరలించినట్లు అధికారులు తెలిపారు.

### 10 మంది సైనికులు దుర్మరణం

ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు మరణించారని జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పేర్కొన్నారు. “దోడాలో జరిగిన దురదృష్టకరమైన రోడ్డు ప్రమాదంలో మన ధైర్యవంతులైన 10 మంది భారత సైనికుల ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా బాధించింది. మన వీర సైనికుల అద్భుతమైన సేవను, అత్యున్నత త్యాగాన్ని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాము. దుఃఖంలో ఉన్న కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి” అని మనోజ్ సిన్హా ఎక్స్‌లో పేర్కొన్నారు

# టాటా గ్రూప్ స్పీడ్ పెంచాలి

అవకాశాలు ఏర్పడుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ మార్పును ప్రపంచం గమనిస్తోందని సీఎం తెలిపారు.

### విశాఖలో టీసీఎస్..

ఈ సమావేశంలో టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ కూడా ప్రపంచ స్థాయి కంపెనీల ఆలోచనలు, తన అనుభవాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. విశాఖపట్నంలో టీసీఎస్ డెవలప్?మెంట్ సెంటర్, అమరావతిలో క్వాంటం వాలీ, కర్నూలులో చేపట్టిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై ఇద్దరూ సమీక్షించారు.

### రాష్ట్రానికి ప్రత్యేక అధికారులు..

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేకంగా చర్చించామని చంద్రశేఖరన్ తెలిపారు. ఈ అంశంపై టాటా ట్రస్ట్ నుంచి ప్రత్యేక అధికారులను రాష్ట్రానికి పంపి మరింతగా చర్చిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో టాటా గ్రూప్ చేపట్టిన టూరిజం ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో మూడు స్పోర్ట్స్ సిటీల నిర్మాణంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని, ఈ రంగంలో పెట్టుబడుల అవకాశాలను టాటా గ్రూప్ పరిశీలించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే కొనసాగుతున్న టాటా గ్రూప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కూడా చంద్రబాబు కోరగా, అన్ని అంశాలను సమీక్షించి ప్రాజెక్టుల పూర్తికి సహకరిస్తామని టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ స్పష్టం చేశారు.

## పరస్పర సహకారంతోనే

# తెలుగు రాష్ట్రాల అభివృద్ధి

మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంను మంగళగిరి శాలువాతో సత్కరించి, జ్ఞాపిక?ను అందజేశారు. మరోవైపు ఏపీ మంత్రి నారా లోకేశ్?ను సీఎం సత్కరించారు. ఏపీ విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి మంత్రి లోకేశ్ వివరించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం తీసుకుంటున్న చర్యలు, వస్తున్న ఫలితాలపై చర్చ సాగింది.

### పరస్పర సహకారంతో తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి: సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో సాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో ఐటీఐలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని, స్కిల్ క్యాంపస్ లుగా తీర్చిదిద్దిన ఐటీఐలను సందర్శించాలని సీఎం రేవంత్?రెడ్డి కోరారు. పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని సీఎం చెప్పారు. పెట్టుబడుల సాధనలో పోటీపడి దేశానికే తెలుగురాష్ట్రాలు ఆదర్శంగా నిలవనున్నాయని సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి నారా లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### వనదేవతలను దర్శించుకోండి: లోకేశ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం

మరోవైపు కోట్లాది మంది భక్తులు దర్శించుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ దేవస్థానాన్ని వందల కోట్ల రూపాయలతో ఆధునికీకరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం చూపని చొరవతో రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, తప్పకుండా వనదేవతలను దర్శించుకోవాలని మంత్రి లోకేశ్?ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. పెట్టుబడుల సాధనలో తెలుగు రాష్ట్రాలు పరస్పరం పోటీపడుతూనే, అభివృద్ధి విషయంలో సహకరించుకోవాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ స్ఫూర్తితో ముందుకెళితే దేశానికే తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దావోస్‌లో మరో బిగ్ డీల్

కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం.. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్‌ను నెలకొల్పనున్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు కోసం సదరు సంస్థలు రూ. 5 వేల కోట్ల భారీ పెట్టుబడిని వెచ్చించనున్నాయి. విశేషమేమిటంటే.. ఈ డేటా సెంటర్?కు అవసరమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్‌ను కూడా ఈ సంస్థలే ఏర్పాటు చేయనున్నాయి. దీనివల్ల పర్యావరణహితమైన 'నెట్ జీరో' లక్ష్యాలను సాధించడం సులభతరం కానుంది. ఈ మెగా ప్రాజెక్టు ద్వారా తెలంగాణ యువతకు భారీగా ఉపాధి లభించనుంది. ప్రాజెక్టు నిర్మాణ దశలో సుమారు 3 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అంచనా. డేటా సెంటర్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత.. మరో 800 మంది నిపుణులకు ఉన్నత స్థాయి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. దావోస్‌లో జరిగిన ఈ సమావేశంలో వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ ప్రతినిధులు స్టీవెన్ జ్వాన్, అలోక్ నిగమ్ ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. పెట్టుబడుల సాధనలో చురుగ్గా వ్యవహరించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే 'తెలంగాణ రైజింగ్' లక్ష్యమని, అందులో డిజిటల్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని సీఎం పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అధునాతన ఏఐ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహకాలు కల్పిస్తుందని నెట్ జీరో సిటీ అభివృద్ధిలో ఇది భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీ నేత సీఎం అయ్యే సమయం వస్తుంది

అంజనేయుడి పేర్లు చెప్పి బీజేపీ నేతలు ఓట్లు దండుకుంటున్నారని విమర్శించారు. అర్వింద్ 'జై శ్రీరాం' అని కాకుండా, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల వద్దకు వెళ్లి తాను చేసిన అభివృద్ధి ఏంటో చెప్పి ఓట్లు అడగాలని హితవు పలికారు. రాముని పేరు చెప్పడం తప్ప నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏం చేశారో వివరించాలన్నారు. దేవుళ్లను రాజకీయాలతో ముడిపెట్టవద్దని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఫోన్‌ట్యాపింగ్ కేసులో సంచలనం

ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కేసు దర్యాప్తునకు సిట్‌ను సైతం నియమించిన సంగతి తెలిసిందే. సిట్ అధికారులు ఇప్పటికే పలువురు అధికారులు, నాయకులను విచారించిన సంగతి తెలిసిందే.

### కేటీఆర్‌కు సిట్ నోటీసులు

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. జనవరి 23న అనగా శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. రెండు రోజుల క్రితం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్ రావుకు సైతం సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో సిట్ అధికారులు మాజీమంత్రి హరీశ్ రావును దాదాపు 7 గంటలకు పైగా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారించిన సంగతి తెలిసిందే. తాజాగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వడంతో బీఆర్‌ఎస్‌లో కలవరం మొొదలైంది. మాజీమంత్రి హరీశ్ రావును విచారించిన రెండు రోజుల వ్యవధిలోనే కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వడంపై రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### ఎన్ని నోటీసులు ఇచ్చినా రేవంత్ రెడ్డిని వదలం: హరీశ్ రావు

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడంపై మాజీమంత్రి హరీశ్ రావు స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు.. నేడు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. ఎందుకంటే కేటీఆర్ ఒకవైపు గట్టిగా నిలదీస్తున్నాడు, ఇంకో వైపు నేను నిలదీస్తున్నాను . అందుకే ప్రజల దఅష్టిని మరల్చేందుకు నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతోంది.' అని హరీశ్ రావు ఆరోపించారు. బగ్గు కుంభకోణంపై సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు అని చెప్పుకొచ్చారు. 'ఎన్ని నోటీసులు ఇచ్చినా బిడ్డా రేవంత్ రెడ్డి, ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా నీ వెంట పడుతూనే ఉంటాం, ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా నిన్ను వదిలి పెట్టం. వెంటపడుతాం' అని హరీష్ రావు హెచ్చరించారు.

### రాజకీయ వేధింపులే కాంగ్రెస్ ఏకైక అజెండా: కేటీఆర్

రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీ ఏకైక అజెండాగా మారిపోయింది అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని, అది కేవలం రాజకీయ కక్ష సాధింపు అని సాక్షాత్తూ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పడమే కాకుండా కేసును కూడా కొట్టేసింది. అత్యున్నత న్యాయస్థానం తీర్పుతోనే ఈ డ్రామా ముగిసిపోయినా, మళ్లీ హరీశ్‌రావుకి నోటీసులు ఇవ్వడం చూస్తుంటే రేవంత్ రెడ్డి సర్కార్ ఎంత దిగజారిందో అర్థమవుతోంది అని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డి కి బగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని ఈరోజు బయటపెట్టినందుకే, దాని నుంచి ప్రజల దఅష్టిని మళ్లించే 'డైవర్షన్ పాలిటిక్స్' తప్ప మరొకటి కాదు అని చెప్పుకొచ్చారు. హరీష్ రావు తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు ప్రజల కష్టాల్లో తోడున్న నాయకుడు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో కానీ, క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన నిలబడటంలో కానీ ఆయన చూపిస్తున్న చొరవను చూసి రేవంత్ రెడ్డికి వణుకు పుడుతోంది అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు.

## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు

# భారీ ఎదురుదెబ్బ

### - ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి

**ఝార్ఖండ్ (ప్రశ్న న్యూస్)** ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్‌భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్‌లో 15 మంది మావోయిస్టులు హతమయ్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, సింగ్‌భూం జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కోబ్రా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో, బలగాలు దీటుగా ప్రతిఘటించాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది.

2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిర్మూలన చర్యలను ముమ్మరం చేశాయి. ఝార్ఖండ్‌లో జరిగిన ఈ తాజా ఎన్‌కౌంటర్‌ను కూడా ఈ ఆపరేషన్లలో భాగంగానే అధికారులు చూస్తున్నారు. మఅతుల గుర్తింపు, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ ఘటనతో మావోయిస్టుల ఏరివేత దిశగా మరో కీలక ముందడుగు పడినట్లయిందని భద్రతా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్

దూరం నడిచి, నిర్మాణ నాణ్యతను స్వయంగా పరిశీలించారు. గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు ఈ రోడ్డు ఆవశ్యకతను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. భక్తుల ఇబ్బందులను తొలగించేందుకు ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పవన్, శివరాత్రి నాటికి రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నూతన రహదారితో మహాశివరాత్రి ఉత్సవాలకు తరలివచ్చే సుమారు లక్షన్నర మంది భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. అంతేకాకుండా, కొత్తపాలెం గ్రామ పరిసరాల్లోని రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు, గోనేపూడి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కూడా ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడనుంది. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా గోనేపూడి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పవన్ కల్యాణ్?ను కలిసి, తమ కోసం రహదారి నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పాఠశాలకు క్రీడా మైదానంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ కోటప్పకొండలో చేపట్టనున్న గిరిప్రదక్షణ మార్గం నమూనా లేఅవుట్?తో పాటు, జింకల పార్కును కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, జనసేన నరసరావుపేట ఇన్?ఛార్జ్ సయ్యద్ జిలాని, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర అధికారులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా

మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్?కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. “అసెంబ్లీలో ఉన్నది ఒక్కటే ప్రతిపక్షం, అది వైసీపీ మాత్రమే. మిగతా పార్టీలన్నీ ప్రభుత్వంలో భాగస్వాములే. మరి మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా స్పీకర్ ఎందుకు అడ్డుకుంటున్నారు? ఇది ప్రజాస్వామ్యమా అని మీరు స్పీకర్?ను ప్రశ్నించాలి” అని జగన్ అన్నారు. అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలకు “పని చేయకపోతే జీతం లేదు” (నో వర్క్, నో పే) విధానం అమలు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిన్న లక్నోలో జరిగిన సదస్సులో సూచించిన నేపథ్యంలో జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు 2024 నుంచి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే.

### భూ సర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ'

భూముల సమగ్ర రీసర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'క్రెడిట్ చోరీ'కి పాల్పడుతున్నారని జగన్ తీవ్రంగా ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన 'భూ రక్ష', 'భూ హక్కు' పథకాలను చంద్రబాబు హైజాక్ చేశారని, ఈ బృహత్కార్యంలో ఆయన పాత్ర ఏమాత్రం లేకపోయినా ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తన పాదయాత్ర సందర్భంగా రైతులు భూ వివాదాలు, టైటిల్స్ సమస్యలపై తన వద్ద గోడు వెళ్లబోసుకున్నారని, అందుకే 2019 మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చామని గుర్తుచేశారు. తమ హయాంలో రూ.6,000 కోట్లు ఖర్చు చేసి, దాదాపు 40,000 మంది సిబ్బందిని నియమించి అత్యాధునిక టెక్నాలజీతో సమగ్ర భూ సంస్కరణలు చేపట్టామని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని తెలిపారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక, రైతులకు గతంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను వెనక్కి తీసుకుని, వాటి రంగు మార్చి మళ్లీ ఇస్తూ మొత్తం ఘనత తనదేనని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కొత్త పాస్?బుక్?లలో తప్పులు ఎక్కువగా ఉండటంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయన్నారు. అంతేకాకుండా, ఈ పథకం అమలును ప్రశంసిస్తూ కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్ల నిధులనుకూడాటీడీపీ నాయకత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించడం సంచలనం రేపింది.

### ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు

కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని జగన్ ఆరోపించారు. సంక్రాంతి జూదం, గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు, పైనుంచి కింది వరకు కమీషన్ల దందా నడుస్తోందని విమర్శించారు. ఇసుక ధరలు రెట్టింపు అయినా ప్రభుత్వ ఆదాయం పెరగలేదని, ఆ డబ్బు ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. అమరావతి పనుల్లో తమకు అనుకూలమైన కొద్దిమంది కాంట్రాక్టర్లకే అధిక రేట్లకు ప్రాజెక్టులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వ్యతిరేకత గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు, సరైన సమయంలో పాదయాత్ర చేస్తామని జగన్ తెలిపారు. ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి, మరో ఏడాది పాటు ప్రజల మధ్యే రోడ్లపై ఉంటామని పార్టీ సమావేశంలో చెప్పినట్లు ఆయన స్పష్టం చేశారు.

## పేదల భూములు చట్టవిరుద్ధంగా

# లాక్కుంటున్న రేవంత్ సర్కార్

ల్యాండ్ పూలింగ్ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చట్ట విరుద్ధంగా పేదల భూములను లాక్కుంటుందని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. భూములు ఎందుకోసం తీసుకుంటున్నారు, ఏం కంపెనీలు పెడతారు,ఎలాంటి అభివృద్ధి చేస్తారో చెప్పకుండా పేదలను మోసం చేసి అన్యాయంగా విలువైన భూములను ఆక్రమించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రజా ప్రయోజనాలు లేనపుడు ప్రభుత్వం పేదల భూములు సేకరించడం చట్టవిరుద్ధమన్నారు. షాబాద్ మండలంలోని రేగడిదొస్వాడ,మక్తగూడెం,తాళ్లపల్లి,తిమ్మారెడండిగూడెం గ్రామాలకు చెందిన ఎస్సీల అసైన్డ్ భూములు బలవంతంగా లాక్కోవడాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఈశా ఫౌండేషన్ కోసం భూములు ఇవ్వడానికి పేదల భూములే దొరికాయా? అందుకోసం ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాలు కేటాయించవచ్చు కదా అని నిలదీశారు. ధనవంతులు విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించే ఆశ్రమాల కోసం పేద ఎస్సీల భూములు కావాలా అంటూ నిలదీశారు. రేవంత్ రెడ్డి మేమూ భూస్వాములమేనని చెప్పుకున్నారు,మరి వాల్ల భూములను ఈశా ఫౌండేషన్ వారికి ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. ఈశా ఫౌండేషన్ వల్ల ఇక్కడి పేదలకు జరిగే లాభం ఏంటని అడిగారు. పేదలకు ఉద్యోగాలిస్తారా,చదువు చెప్తారా? హాస్పిటల్ నిర్మిస్తారా అంటూ ధ్వజమెత్తారు. దానివల్ల పేదలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. చేవెళ్ల సాక్షిగా మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో, పేదల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక, లగచర్లలో అల్లుడి ఫార్మా కంపెనీ కోసం గిరిజనుల భూమిని లక్కోవాలని చూశారని, ఇపుడు సద్గురు బాబా కోసం రేవంత్ బాబా ఎస్సీల భూములు లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేసిఆర్ పేదలను పుట్టినప్పటి నుండి కేసిఆర్ కిట్ ఇచ్చి,గురుకులాలు పెట్టి డాక్టర్లను తయారు చేసి, పేదలకు మూడు ఎకరాల భూమి ఇచ్చి,దళిత బంధుతో వ్యాపారస్తులుగా తయారు చేయాలని చూశారన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం పేదల భూములు లాక్కొని నిరాశ్రయులను చేసి,అడ్డా కూలీలుగా మార్చాలని చూస్తున్నారని విమర్శించారు. కంపెనీలు పెట్టుకోవడానికి హైదరాబాద్ చుట్టుపక్కల వేల ఎకరాల భూమి అందుబాటులో ఉన్నా,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీల భూమిని లాక్కొని వారి పొట్టకొట్టాలని చూస్తున్నారన్నారు. కంపెనీల కోసం కేటాయించిన భూములను హిల్ట్ పాలసీ కింద తక్కువ ధరకు అమ్ముకోవాలని చూస్తున్నారన్నారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి,అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ లో పెట్టే ప్రతి సంతకం, పేదలకు వ్యతిరేకంగానే చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒడిషాలో బొగ్గు కాంట్రాక్టు కోసం మహిళా ఐఏఎస్ అధికారిని గురించి చెడుగా ప్రచారం చేశారన్నారు. దీనిని ప్రశ్నించినందుకు,గోదావరి,కృష్ణా జలాల్లో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని మాట్లాడినందుకు మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు ఇచ్చి, 9 గంటల పాటు విచారణ పేరుతో వేధించారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ ఎస్టీల అసైన్డ్ భూములకు పట్టా బుక్ జారీచేసి,పేదలకు భూములపై సర్వ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే షాబాద్ మండలంలోని రేగడిదోస్వాడలో భూమి సేకరణకు ప్రయత్నం చేస్తే, లగచర్ల స్ఫూర్తిగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం, భూమి మార్కెట్ విలువకు 3 రెట్లు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అంతేకాకుండా భూమికి బదులు భూమే కావాలని డిమాండ్ చేశారు. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి పేదలకు న్యాయం జరిగేదాక పోరాడుతామన్నారు. రేగడిదోస్వాడ,మక్తగూడెం,వెంకన్నగూడెం,తాళ్లపల్లి,తిమ్మారెడ్డిగూడెం గ్రామాల భూములు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రైతులను చంపి భూములుగా లాక్కోండన్నారు. 70 ఏళ్ల నుండి భూమిని సాగు చేస్తున్న రైతులను అకస్మాత్తుగా వెళ్లమంటే ఎలా వెళ్తారన్నాషాబాద్ మాజీ జడ్పిటిసి అవినాష్ రెడ్డి నాయకత్వంలో జరిగిన సమావేశంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,దేశమల్ల ఆంజనేయులు,విజయ్ ఆర్య,మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసి లు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**రాయచోటి,** ఈ నెల 26న స్థానిక మదనపల్లి బెంగళూరు రోడ్డు లోని బీటీ కళాశాల మైదానంలో జరిగే 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై డిఆర్ఓ మధుసూదన్ రావు,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ... భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిధులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. బీటీ కళాశాల మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తహసీల్దార్, మునిసిపల్ కమిషనర్ లకు సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వివిధ ప్రాంతాల నుండి వచ్చే బస్సులను, కార్లు, ఆటోలు తదితర వాహనాలను దారి మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. అత్యవసర చికిత్స, అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకొనే విధంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారి కి సూచించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి డిఎస్పి ఎస్. మహేంద్ర ఏడి సర్వే భరత్ కుమార్, డ్వామా పిడి వెంకటరత్నం,డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు,డి ఎం హెచ్ ఓ లక్ష్మీ నరసయ్య,ఐ సి డి ఎస్ పి డి హైమావతి, వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, హార్టికల్చర్ ఆఫీసర్ సుభాషిని, హౌసింగ్ పిడి రమేష్ రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి నాగేంద్ర రాజు, ఏపీ ఎస్పీడీసీఎల్, జిల్లా అగ్నిమాపక, ఆర్డబ్ల్యూఎస్ , విద్యాశాఖ, జిల్లా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, సాంఘిక సంక్షేమ శాఖ, పశుసంవర్ధక శాఖ, ఏపీఎస్ఆర్టీసీ, జీఎస్టీ అధికారులు, ఇరిగేషన్ అధికారి, మదనపల్లి తాసిల్దార్, మదనపల్లి మున్సిపల్ అధికారులు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హమలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన శ్రీశైలం తహసీల్దార్

**శ్రీశైలం** శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామం తాసిల్దార్ కార్యాలయంలో గురువారం రోజున శ్రీశైలం సివిల్ సప్లయ్ లోడింగ్ హన్లోడింగ్ హమలి కార్మికుడు ఈల్లా ఆంజనేయులు గత కోన్ని రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. చనిపోయిన ఈల్లా ఆంజనేయులు కుటుంబానికి సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ ద్వారా కోంత నగదును శ్రీశైలం మండల సున్నిపెంట గ్రామం తసిల్దార్ కె.వి.శ్రీనివాసులు ఆంజనేయులు కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం అందజేశారు మరియు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మునిపాటి చిన్న మారెన్న, సిఐటియు శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు అద్వర్యంలో ఆర్థిక సహాయంగా 20.000/- నగదు అందజేశారు.

# ఏజెన్సీలోమరో వేగు చుక్క ఆనిముత్యం వజ్జ నిఖిల్ కుమార్

**ముంబా యి లోజాతీయ స్థాయిమ్యారాధన్ పోటిల్లో 42 కిలోమీటర్లు పూర్తి**

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిఖిల్ కుమార్ కు ఆత్మీయ సన్మానం**

**సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్**




ములుగు (ప్రశ్న న్యూస్) మండలంలోని రాయిని గూడెం గ్రామానికి చెందిన వజ్జ నిఖిల్ కుమార్ ఈనెల 18న ముంబాయి లో జరిగిన జాతీయస్థాయి మ్యారాథన్ పోటీల్లో ములుగు జిల్లా నుండి పాల్గొని 42 కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిఖిల్ కుమార్ ను రాయిని గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సిపిఎం పార్టీ ఏజెన్సీ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా గుండెబోయిన రవి గౌడ్ మాట్లాడుతూ మారుమూల గ్రామం రాయిని గూడెం ఏజెన్సీ నుండి జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమని అన్నారు. జనవరి 4న చెన్నైలో 32 కిలోమీటర్లు పూర్తి చేయడం . అలాగే జనవరి 11నచైన్నై లో జరిగిన 5150 ఐరన్మన్ ట్రయతలోన్ కూడా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. జనవరి 18 న ముంబాయి లో 42 కిలోమీటర్లు కూడ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. వజ్జ నిఖిల్ కుమార్ ఇంత స్థాయికి రావడం ములుగు జిల్లాకే గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే కానిది లేదని మన లక్ష్యం కోసం ప్రణాళికబద్ధంగా పనిచేస్తే విజయం అసాధ్యం కాదని అన్నారు. యువత చెడుదారులు పట్టకుండా చదువుమీద వారికి ఇష్టమైన క్రీడల మీద దృష్టి పెట్టి ప్రయత్నం చేస్తే భవిష్యత్తు ఎదుగుదలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈసం సునీత ఉపసర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు. గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండె మీది వెంకటేశ్వర్లు లింగంపల్లి సంపత్ రావు గడ్డం రాజేశ్వర్ దొమ్మటి రాజేందర్ మంకిడి సమ్మయ్య గంటా మోరి సాంబయ్య వజ్జ నారాయణ వజ్జ గణేష్ చెరుకుల రాజు. చెరుకుల సమ్మయ్య గుడెల్లి సంపత్ పాయం నరేష్ నాలి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పై స్పందించి సమస్య పరిష్కారాన్ని కృషి చేసిన రంగనాథ్ కు కృతజ్ఞతలు : జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి

**రామంతపూర్ పెద్ద చెరువులో గుర్రపు డెక్క ఆకు తొలగింపు**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి రామంతపూర్ పెద్ద చెరువులో గుర్రపు డెక్క ఆకును తొలగించాలని కమిషనర్ రంగనాథ్ కి వినతి పత్రం అందించిన 24 గంటల్లోనే సమస్య పై స్పందించి సమస్య పరిష్కారాన్ని కృషి చేసిన రంగనాథ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజా సమస్యలపై అధికారులు స్పందించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ముందున్నారని, రామంతాపూర్ పెద్ద చెరువును సుందరీకరణ చేపట్టాలని, ఉప్పల్ ఉప కమీషనర్ రాజు కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ,ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళి గౌడ్, హబ్సిగూడ డివిజన్ సీట్ నెంబర్ 8 కాలనీ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు కొమ్మిడి మల్లారెడ్డి, మహేశ్వరి నగర్ కాలనీ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, సాయి చిత్ర నగర్, లక్ష్మీ నగర్ , మహేశ్వరి నగర్ కాలనీ ప్రతినిధులు ప్రతాపరెడ్డి , దాసరి కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వనమూలిక వైద్యంతో ప్రజారోగ్యానికి సేవలు

**సేవలకు జాన్ పప్పులలకు వైద్యరత్న అవార్డు ప్రదానం**






మణుగూరు (ప్రశ్న న్యూస్)వనమూలిక వైద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న జాన్ పప్పులలకు గతంలో వైద్యరత్న అవార్డు ప్రదానం చేశారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా, లాభాపేక్ష లేకుండా తక్కువ ధరలకే వనమూలికా వైద్యం అందిస్తూ ఆయన పేద ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఆధునిక జీవనశైలి కారణంగా అనేక అనారోగ్య సమస్యలు ప్రజలను వెంటాడుతున్న ఈ కాలంలో ప్రకృతి ప్రసాదించిన ఔషధ మొక్కలతో చికిత్స అందిస్తూ జాన్ పప్పులు అనేక మందికి ఆరోగ్యం అందిస్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక రోగాలు, జీవనశైలి వ్యాధులపై వనమూలిక వైద్యంతో మంచి ఫలితాలు అందిస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కేవలం వైద్యం మాత్రమే కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానం, ఆహార నియమాలు, ప్రకృతితో మమేకమయ్యే జీవితం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆయుర్వేద విలువలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గ్రామీణ, నగర్ ప్రాంతాల ప్రజలు సైతం ఆయన సేవలను వినియోగించుకుని ఆరోగ్యాన్ని పొందుతున్నారు. పేదరికం చికిత్సకు అడ్డంకి కాకూడదన్న సంకల్పంతో తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడం ఆయన ప్రత్యేకత. ఈ సేవలకు గాను పలువురు ప్రముఖులు, వైద్య నిపుణులు జాన్ పప్పులలను అభినందిస్తూ, ఆయన సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. "సర్వోజన సుఖినోభవంతు" అనే ఆశయంతో ప్రజారోగ్య సేవల బాటలో ముందుకు సాగుతున్న జాన్ పప్పుల ప్రయాణం అనేక మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. వనమూలిక వైద్యానికి మరింత ప్రాచుర్యం తీసుకొచ్చే దిశగా ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయంగా మారింది.

# ఉప్పల్ జోనల్, సర్కిల్ కార్యాలయంలో పార్కింగ్ సమస్య

# ప్రజలకు శాపంగా మారిన అధికారుల నిర్లక్ష్యం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ జోనల్, సర్కిల్ కార్యాలయం పేరు పెద్దది, బాధ్యతలు భారీగా పెరిగాయి. కానీ పార్కింగ్ సౌకర్యం మాత్రం శూన్యం. ఒకప్పుడు సాధారణ సర్కిల్ కార్యాలయంగా ఉన్న ఉప్పల్ కార్యాలయాన్ని తాజాగా జోనల్ కార్యాలయంగా మార్చడంతో రోజూ వందలాది మంది ప్రజలు, ఉద్యోగులు, ఫిర్యాదుదారులు, కాంట్రాక్టర్లు ఇక్కడికి వస్తున్నారు. అయితే వాహనాల పార్కింగ్‌కు సరైన స్థలం లేకపోవడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనాలైతే ఎక్కడ పడితే అక్కడ నిలిపేస్తున్నారు. నాలుగు చక్రాల(కారు) వాహనాలకు అయితే పరిస్థితి మరింత దారుణంగా మారింది. అధికారుల కార్లు వస్తాయంటూ కారు పార్కింగ్ ప్రజలకు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కార్యాలయం పైనే ఆలోచన.. ప్రజల కష్టాలపై నిర్లక్ష్యం

జోనల్ కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేసినప్పుడు ప్రజల రాకపోకలు పెరుగుతాయని వాహనాల సంఖ్య పెరుగుతుందని పార్కింగ్ అవసరం ఉంటుందని ఉన్నత అధికారులు ఒక్కసారైనా ఆలోచించారా.? కార్యాలయ భవనాన్ని మాత్రమే అభివృద్ధి చేసి, ప్రజల సౌకర్యాన్ని గాలికి వదిలేశారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### రహదారులపై అక్రమ పార్కింగ్.. ట్రాఫిక్ జామ్‌లు

జోనల్ కార్యాలయంలో పార్కింగ్ స్థలం లేకపోవడంతో కార్యాలయం చుట్టూ రహదారులపైనే వాహనాలు ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం అంబులెన్స్‌లు, అత్యవసర వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొని ఇవన్నీ నిత్యకృత్యంగా మారిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.



### పనికి కోసం వచ్చామా.. పార్కింగ్ కోసం తిప్పలు పడామా.?



ఉప్పల్ జోనల్, సర్కిల్ కార్యాలయానికి పనిమీద వచ్చే ప్రజలు ఫైల్ పని కంటే పార్కింగ్ వెతకడమే పెద్ద పని అయింది. ఇక్కడికి రావాలంటేనే భయం వేస్తోందిని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అధికారులది ఇదేనా ప్రజాసేవ.?

ప్రజలకు సేవ చేయాల్సిన కార్యాలయమే ప్రజలకు సమస్యగా మారితే ఎలా.? ఇక్కడికి వచ్చే ప్రజలకు ఇబ్బందులకు నిలయంగా మారితే దానికి బాధ్యత ఎవరిది.?
పార్కింగ్ స్థలం లేకుండా జోనల్ కార్యాలయాన్ని ఎలా నడుపుతారు.?
అధికారుల ఆలోచన కార్యాలయ భవనంతోనే ముగిసిందా.?
ప్రజల సమస్యలపై ఎప్పుడైనా దృష్టి పెట్టారా.? అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఉన్నత అధికారులు పరిష్కారం చూపేనా.?

ఉప్పల్ జోనల్ కార్యాలయం పార్కింగ్ సమస్యపై
ఇప్పటికైన అధికారులు దృష్టి సారించి
ప్రత్యేక పార్కింగ్ స్థలం కేటాయించాలని,
సమీప ఖాళీ స్థలాన్ని వినియోగించాలి.
ట్రాఫిక్ జామ్ లు లేకుండా చర్యలు తీసుకోవాలనిలేదంటే ఉప్పల్ జోనల్ కార్యాలయం సమస్యలకు నిలయం అనే ముద్ర పడే అవకాశం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

# త్వరలో డైరెక్టరేట్ అఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు

**వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించే క్రమంలో వైద్యశాఖలో కీలక మార్పులు చేయనున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం నాడు నిర్వహించిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఫార్మసిస్ట్ అసోసియేషన్ వార్షిక క్యాలండర్ ను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ త్వరలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా మార్చబోతున్నట్లు ప్రకటించారు. అలాగే సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ లో కొత్తగా అదనపు ఫార్మసీ సూపర్ వైజర్ పోస్టులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీల పట్ల యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కే. పరాబ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామారావు, గౌరవాధ్యక్షులు సోమ మల్లన్న, పాండు, ఉపాధ్యక్షులు అమృత రావు, శివకుమార్, సునీత, శ్రీజ్యోతి, హయగ్రీవచారి, నళిని, శ్రీనివాస్, మురళి, లక్ష్మీనారాయణ, ముతేష్ శశిధర్, వసంత, శాంతి లక్ష్మి ట్రెజరర్ శిరీష లతో పాటు జిల్లాల నుంచి వచ్చిన ఫార్మసిస్ట్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రూప్-1 ఫలితాల రద్దుపై సస్పెన్స్

**- తీర్పును వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ గ్రూప్-1 సర్వీసెస్ మెయిన్స్ పరీక్ష ఫలితాలను రద్దు చేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టు తన తీర్పును వాయిదా వేసింది. ఈ కేసులో తుది తీర్పును ఫిబ్రవరి 5వ తేదీన వెల్లడించనున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్?లతో కూడిన ధర్మాసనం గురువారం ప్రకటించింది. తీర్పు కాపీ ఇంకా సిద్ధం కాలేదని, అందువల్ల వాయిదా వేస్తున్నట్లు కోర్టు పార్టీలకు తెలియజేసింది. ఈ అప్పీళ్లపై గత డిసెంబర్ 31న వాదనలు ముగించిన ధర్మాసనం, తీర్పును రిజర్వ్ చేసింది. గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకన ప్రక్రియలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని పేర్కొంటూ, సింగిల్ బెంచ్ జడ్జి జస్టిస్ నమవరపు రాజేశ్వర్ రావు సెప్టెంబర్ 9న ఫలితాలు, ర్యాంకుల జాబితాను రద్దు చేశారు. జవాబు పత్రాలను మ్యాన్యువల్?గా పునఃమూల్యాంకనం చేయాలని లేదా 8 నెలల్లోగా పరీక్షను తిరిగి నిర్వహించాలని టీజీపీఎస్సీని ఆదేశించారు.
సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ తీర్పును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఎంపికైన కొందరు అభ్యర్థులు డివిజన్ బెంచ్?లో సవాలు చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం, సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించింది. ఫలితాల ఆధారంగా నియామక ప్రక్రియను కొనసాగించడానికి టీజీపీఎస్సీకి అనుమతి ఇచ్చింది. అయితే, ఈ నియామకాలు కోర్టు తుది తీర్పునకు లోబడి ఉంటాయని అప్పట్లో స్పష్టం చేసింది. ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో, టీజీపీఎస్సీ 563 పోస్టులకు గాను 562 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. 2024 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన ఈ మెయిన్స్ పరీక్షలకు దాదాపు 30,000 మంది హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# మైనర్ బాలికపై అఘాయిత్యం...

**- 75 ఏళ్ల వృద్ధుడికి మూడేళ్ల జైలు శిక్ష**

**రాయచోటి** అన్నమయ్య జిల్లాలో మహిళలు, పిల్లల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసుల కృషి మరోసారి ఫలించింది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి కడప పోక్సో కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెల్లడించింది.
**కేసు నేపథ్యం:** రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అలిమాబాద్ వీధికి చెందిన షేక్ హరూన్ భాష (75) అనే వ్యక్తి, ఓ మైనర్ బాలికను నమ్మించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాధితురాలి తల్లి 10 ఆగస్టు 2023న ఫిర్యాదు చేయగా, అప్పటి రాయచోటి అర్బన్ ఎస్ఐ పి. నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
**కోర్టు తీర్పు:** ఈ కేసుపై విచారణ చేపట్టిన కడప పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్. ప్రవీణ్ కుమార్, సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించారు. ఈ మేరకు నిందితుడికి, 3 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ. 1000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.
**ఎస్పీ అభినందనలు:** నేరం రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జిల్లాలో మహిళలు, పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, చట్టాన్ని ఉల్లంఘించినా కఠిన శిక్షలు తప్పవు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడటమే మా ప్రథమ ప్రాధాన్యత" అని స్పష్టం చేశారు.
**ప్రశంసలు అందుకున్న బృందం:** కొమ్మినేని వేణు గోపాల్: స్పెషల్ పోక్సో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. నారాయణ: సబ్ ఇన్స్పెక్టర్ (తొలి దర్యాప్తు ఒ చార్జిషీట్ దాఖలు) ఎం.ఆర్. కృష్ణ మోహన్: డీఎస్పీ, రాయచోటి సబ్-డివిజన్, బి.వి. చలపతి: సీఐ, రాయచోటి. కోర్టు సిబ్బంది: ఏఎస్ఐ ఎస్. వెంకటేశ్వర్లు (395), పిసి జి. సుధాకర్ (1620), మరియు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ వై. విశ్వనాథ యాదవ్ (2881). ను కేసు దర్యాప్తు నుండి శిక్ష పడే వరకు అంకితభావంతో పనిచేసిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ కొనియాడారు

# మద్యం మత్తులో గొడవ..

**- గొడ్డలితో దాడి గౌడవెల్లిలో వ్యక్తి హత్య**

మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి సర్కిల్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో బుధవారం రాత్రి గోమారం లక్ష్మారెడ్డి (42) అనే పెయింటర్ హత్యకు గురయ్యాడు. తలపై తీవ్ర గాయాలతో మృతదేహాన్ని గుర్తించారు. ప్రాథమిక దర్యాప్తులో, లక్ష్మారెడ్డి తన ఇంట్లో అద్దెకుంటున్న గొర్రెల కాపరి మలిగ లింగంతో కలిసి మద్యం సేవించినట్లు, ఆ తర్వాత గొడవ జరిగి హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# పరీక్షల్లో ఫెయిల్..

**హాస్టల్ పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం**

**హైదరాబాద్** అంబర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరీక్షల్లో ఫెయిల్ అయిన మనస్తాపంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. నిజామాబాద్ నల్లూరుకు చెందిన 18 ఏళ్ల యువతి స్థానిక ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. తాజాగా వెలువడిన పరీక్షల ఫలితాల్లో ఐదు సబ్జెక్టులకు గాను నాలుగింట్లో ఫెయిల్ అవ్వడంతో, ఈ ఘటనకు పాల్పడింది. హాస్టల్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది.

# బీఆర్ఎస్ చేరికలు

**హైదరాబాద్** మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో సంగారెడ్డి, నర్సాపూర్, పటాన్చెరు నియోజకవర్గాలకు చెందిన పలువురు కీలక నాయకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హరీష్ రావు వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో పట్టణ ప్రగతి ద్వారా ప్రతినెలా నిధులు విడుదల చేసి పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదు. దీంతో మున్సిపాలిటీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి, చెత్త ఎత్తడానికి కూడా నిధులు లేని దుస్థితి నెలకొందని అన్నారు.

నిధుల కొరతతో పట్టణాల్లో పారిశుధ్యం లోపించింది. దోమల బెడద పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. స్ట్రీట్ లైట్లు వెలిగే పరిస్థితి లేదు. తాగునీటి సరఫరాలో కూడా కోతలు విధిస్తున్నారు. ఇస్నాపూర్, గుమ్మడిదల వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో కూడా మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది. అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది. ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసిందని అన్నారు. మహిళలకు, యువతకు, రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తున్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడం లేదు. దళిత బంధు, బీసీ బంధు పథకాలను పూర్తిగా పక్కన పెట్టారు. పెన్షన్ల పంపిణీలో కూడా జాప్యం జరుగుతోంది. పేదల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కాంగ్రెస్ మోసపూరిత పాలనను ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగరడం ఖాయం.

## దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల రిమాండ్

**- వేములవాడ ఏఎస్పీ : సాయి రుత్విక్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల, ఫాజుల్ నగర్ గ్రామాలతో పాటు వేములవాడ పట్టణంలోని సాయినగర్, ఇస్లాంనగర్ ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లలో జరిగిన వరుస దొంగతనాల కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి గురువారం తెలిపారు. ఈ దొంగతనాలకు పాల్పడిన నిందితులు ఆడెపు రవికుమార్, ఎనుగందుల పవన్ చందు గుల్లపేట – – జగిత్యాల జిల్లా, ప్రస్తుతం వేములవాడ గా గుర్తించినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 11 గ్రాముల బంగారం, 160 గ్రాముల వెండి వస్తువులు, 50 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో సిరిసిల్లకు చెందిన వంశీ కృష్ణ పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ తిరుపతి, సతీష్‌ను ఏఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకట్రాజం హాజరయ్యారు.

## పాలన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే రాజకీయ కక్ష

**- డైవర్ట్ పాలిటిక్స్ లో భాగంగానే సిట్ నోటీసులు**

**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే : సుంకె రవిశంకర్**



గంగాధర (ప్రశ్న న్యూస్) కేటీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తీవ్రంగా ఖండించారు. పాలన చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్ట్ పాలిటిక్స్ చేస్తోందని విమర్శించారు.మొన్న హరీష్ రావు, నేడు కేటీఆర్ కు నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపేనన్నారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలలో ఉండగా రాష్ట్రంలో అక్రమ కేసులు పెట్టడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత, రైతుభరోసా అమలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ నోటీసుల డ్రామా చేస్తున్నారని ఆరోపించారు. ఆధారాలు లేని కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటామని సుంకె రవిశంకర్ స్పష్టం చేశారు.

## ఈనెల 28 నుండి సీఎం కప్ పోటీలు

**ఎంఈఓ శంకరయ్య వెల్లడి**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాంగణంలో ఈ నెల 28 నుండి 31 వరకు సీఎం కప్ పోటీలనునిర్వహించనున్నట్లు ఎంఈఓ శంకరయ్య పేర్కొన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ క్యారమ్స్, చెస్, వాలీబాల్, కబడ్డీ కోకో, క్రీడ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పై ఐదు క్రీడాంశాలలో ఆసక్తిగల యువతి యువకులు విద్యార్థినీ విద్యార్థులు తమ పేర్లను ఆన్లైన్ లింకు ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా పాల్గొనే అవకాశం లేదని ఎంఈఓ స్పష్టం చేశారు. సీఎం కప్ మేడ్చల్ మండల స్థాయి పోటీలకు సంబంధించిన సమాచారం నరేందర్ పిడి ఫోన్ నెంబర్ 8897583354 ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ మేరకు సీఎం కప్ టార్చ్ ర్యాలీని మేడ్చల్ పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌడవెల్లిలో దారుణ హత్య

## మద్యం మత్తులో గొడవ.. గొడ్డలితో దాడి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి సర్కిల్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో బుధవారం రాత్రి దారుణ హత్య జరిగింది.స్థానికుల సమాచారం మేరకు మేడ్చల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. గౌడవెల్లిలోని హనుమాన్ ఆలయం సమీపంలో నివసిస్తున్న గోమారం లక్ష్మారెడ్డి (42), వృత్తిరీత్యా పెయింటర్, తలపై తీవ్ర గాయాలతో మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు.ప్రాథమిక దర్యాప్తులో, మృతుడు లక్ష్మారెడ్డి తన ఇంట్లో అద్దెకుంటున్న మలిగ లింగం (50), వృత్తిరీత్యా గొర్రెల కాపరి,తో కలిసి మంగళవారం రాత్రి మద్యం సేవించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య తలెత్తిన వాగ్వాదం క్రమంగా ఘర్షణకు దారి తీసినట్లు తెలిపారు.గొడవ తీవ్రత పెరగడంతో నిందితుడు మలిగ లింగం గొడ్డలితో లక్ష్మారెడ్డి తలపై దాడి చేయగా, తీవ్ర గాయాల పాలైన లక్ష్మారెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయింది.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు.

## తిమిరాంధకారాన్ని దూరం చేసి విజ్ఞాన కాంతిపుంజాన్ని

# వెదజల్లే దేవతే సరస్వతీ స్వరూపం



వసంత పంచమి సందర్భంగా సరస్వతీదేవి అమ్మవారిని మాఘ పంచమినాడు శ్రీపంచమి పేరుతో ప్రత్యేకంగా ఆరాధిస్తారు. సర్వ విద్యలకు మూలం వాగ్దేవే కనుక చిన్నపెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, పెన్నులు అమ్మవారి దగ్గర పెట్టి ఈ రోజున ఆరాధిస్తారు. సంగీత నృత్యసాహిత్యాలకు కూడా ఈ సరస్వతీ దేవీయే మూలం కనుక ఈ తల్లిని నృత్యకేళీ విలాసాలతో స్తుతిస్తారు. ఈ శ్రీపంచమినే వసంత పంచమి అని మదన పంచమి అని కూడా అంటారు. సరస్వతీ దేవి అమ్మవారిని జ్ఞానప్రాప్తి కోసం ఆరాధించమని బ్రహ్మవైవర్త పురాణం చెప్తోంది. శ్రీపంచమినాడు సరస్వతిని ఆరాధించే విధివిధానాలను నారదునకు శ్రీమన్నారాయణుడు వివరించినట్లు దేవీ భాగవతం చెప్తోంది. మాఘమాసం శిశిరఋతువులో వసంతునికి స్వాగతచిహ్నముగా ఈ పంచమిని భావిస్తారు. ఋతురాజు వసంతుడు కనుక వసంతుని, ప్రేమను కలిగించే వాడు మదనుడు కనుక మదనుణ్ణి, అనురాగ వల్లి అయిన రతీదేవిని ఆరాధన చేయటం కూడా శ్రీపంచమి నాడే జరుపుకుంటారు వీరి ముగ్గురిని పూజించడం వల్ల వ్యక్తుల మధ్య ప్రేమాభిమానాలు కలుగుతాయి. దానివల్ల జ్ఞాన ప్రవాహాలు ఏర్పడుతాయి.అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయస్తే పిల్లలు జ్ఞాన రాశులు అవుతారు. సరస్వతి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. అమ్మ కరుణతో సద్బుద్ధినీ పొందుతారు. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి. అందుకే ఈ దేవిని శివానుజ అని పిలుస్తారు. శరన్నవరాత్రులల్లో మూలా నక్షత్రం రోజున సరస్వతీ రూపంలో దుర్గాదేవిని ఆరాధించినప్పటికీ మాఘమాసంలో పంచమి తిథినాడు సరస్వతీదేవికి ప్రత్యేక ఆరాధనలు విశేష పూజలు చేస్తారు.

**"చంద్రికా చంద్రవదనా తీవ్రా మహాభద్రా
మహాబలా భోగదా భారతీ భామా గోవిందా
గోమతీ శివా"**

అని ప్రతిరోజూగాని, పంచమినాడు సప్తమి తిథులలో కాని, సరస్వతీ జన్మనక్షత్రం రోజు గాని పూజించిన వారికి ఆ తల్లి కరుణాకటాక్షాలు పుష్కలంగా లభిస్తాయి.

అహింసకు అధినాయిక సరస్వతిదేవి. సరః అంటే కాంతి. కాంతినిచ్చేది కనుక సరస్వతి అయింది. అజ్ఞాన తిమిరాంధకారాన్ని దూరం చేసి విజ్ఞాన కాంతికిరణ పుంజాన్ని వెదజల్లే దేవత సరస్వతీ.ఈ అహింసామూర్తి తెల్లని పద్మములో ఆసీనురాలై వీణ, పుస్తకం, జపమాల, అభయ ముద్రలను ధరించి ఉంటుంది. అహింసామూర్తి కనుకనే ఈ తల్లి చేతిలో ఎటువంటి ఆయుధాలు ఉండవు. జ్ఞానకాంతిని పొందినవారికి ఆయుధాల అవసరం ఏమీ వుండదు కదా. ఈ తల్లిని తెల్లని పూవులతోను,శ్వేత వస్త్రాలతోను, శ్రీగంధముతోను, అలంకరిస్తారు. పచ్చని వస్త్రాలను లేక తెల్లని వస్త్రాలను ధరించి తెల్లని పూలతో అర్చనాదులు చేసి క్షీరాన్నాన్ని, నేతితోకూడిన వంటలను, నారికేళము, అరటిపండ్లను చెరకును నివేదన చేస్తారు. ఆ తల్లి చల్లని చూపులలో అపార విజ్ఞాన రాశిని పొందవచ్చు."వాగేశ్వరీ, మహాసరస్వతి, సిద్ధసరస్వతి, నీలసరస్వతి, ధారణ సరస్వతి, పరాసరస్వతి, బాలాసరస్వతి" ఇలా అనేక నామాలున్నప్పటికీ "సామాంపాతు సరస్వతీ.... " అని పూజించే వారు ఆ తల్లికి ఎక్కువ ప్రేమపాత్రులట. సరస్వతీ దేవిని ఆవాహనాది షోడశోపచారాలతో పూజించి సర్వవేళలా సర్వావ స్థలయందు నాతోనే ఉండుమని ప్రార్థిస్తారు. వ్యాసవాల్మీకాదులు కూడా ఈ తల్లి అనుగ్రహంతోనే వేదవిభజన చేయడం, పురాణాలు, గ్రంథాలు, కావ్యాలు రచించడం జరిగిందంటారు. పూర్వం అశ్వలాయనుడు, ఆదిశంకరాచార్యులు కూడా ఈ తల్లిని ఆరాధించినట్టు పురాణాల్లో పేర్కొన్నారు.



**రవికుమార్ సంతోజు**
**బడంగ్‌పేట్**

# నాజరిన్ గ్రామర్ స్కూల్లో ఏం జరుగుతుంది

**రెండో రోజు పాఠశాల బంద్**

**విద్యాశాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని పేరెంట్స్ డిమాండ్**

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపల్ పరిధి డాబిల్పూర్ లోని నాజరీన్ పాఠశాలలో ఏం జరుగుతుంది. ఆ పాఠశాల యాజమాన్యం వివాదాల వల్ల ప్రతిరోజు వార్తల్లోకి వస్తుంది. పాఠశాల యాజమాన్యం మధ్య వివాదాల వల్ల పాఠశాల లోని విద్యార్థులు నలిగిపోతున్నారు. పాఠశాల యాజమాన్యం ఒకరిపై ఒకరు పోలీస్ కేసులు పెట్టుకోవడం పాఠశాలను మూసి ఉంచడం వల్ల పదవ తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రెండో రోజు కూడా పాఠశాలకు సెలవు ప్రకటించారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకోవాలి

ఈ పాఠశాలల్లో నెలకొన్న వివాదం పై విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని పాఠశాల తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాల యాజమాన్యం వివాదం వల్ల విద్యార్థులకు నష్టం జరిగే అవకాశం ఉందని పేరెంట్స్ ఆందోళన చెందుతున్నారు. రెండు నెలల్లో 10వ తరగతి పరీక్షలు జరగనున్న దృష్ట్యా ఈ సమయంలో యాజమాన్యం వివాదం వల్ల పాఠశాలకు సెలవులు ప్రకటించడం వల్ల మధ్యలో విద్యార్థులు నష్టపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని పాఠశాలను ఎవరు నడపాలి అనే అంశంపై తుది నిర్ణయం తీసుకొని పాఠశాల సక్రమంగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ కోరుతున్నారు.

### అసలైన బోర్డు సభ్యులు ఎవరో నిర్ధారించండి




ఈ పాఠశాలకు చెందిన అసలైన బోర్డు సభ్యులు ఎవరో నిర్ధారించాలి అంటూ పేరెంట్స్ కోరుతున్నారు. అసలైన బోర్డు సభ్యులు మేమే అంటే మేమే అంటూ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయించుకుంటూ పోలీసు స్టేషన్ల చుట్టూ తిరుగుతూ విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తున్నారంటూ పేరెంట్స్ ఆరోపిస్తున్నారు. రెండు వర్గాల వారిని కూర్చోబెట్టి అసలైన బోర్డు సభ్యులు ఎవరో నిర్ధారించాలని పేరెంట్స్ కోరుతున్నారు. ఒక వర్గం వారు అసలైన బోర్డు సభ్యుల మేమేనని, మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయ్ అంటూ చెప్పుతుండగా మరో వర్గం మేమే అసలైన వారసులం అంటూ వాదిస్తునడంతో పాఠశాలలో ప్రతిరోజు గొడవలు జరగడం వల్ల విద్యా బోధన సక్రమంగా జరగక మధ్యలో విద్యార్థులు నలిగిపోతున్నారని పేరెంట్స్ ఆరోపిస్తున్నారు. ఇటీవల అసలైన బోర్డు సభ్యుల మేమే అంటూ పాఠశాలకు వచ్చి పాత ప్రధానోపాధ్యాయురాలు షీలాను తొలగించి కొత్త కమిటీని నియమించింది. ఈ నిర్ణయాన్ని పాత ప్రధానోపాధ్యాయురాలు షీలా, ఆ పాఠశాలకు నేనే అధ్యక్షుడిని అని చెప్పుకుంటున్న జాబ్ ఎల్. రెడ్డి వ్యతిరేకిస్తూ పోలీసులను సంప్రదించారు. ఈ విషయంలో పోలీసులు గాని విద్యాశాఖ అధికారులు గానీ సమగ్ర విచారణ జరిపి అసలైన బోర్డు సభ్యులు ఎవరో గుర్తించి వారికే పాఠశాల బాధ్యతలను అప్పగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పక్కనే ఉన్న మూతబడ్డ బైబిల్ కళాశాల మాదిరిగా కాకుండా నాజరీన్ పాఠశాలను రక్షించాలని పేరెంట్స్ కోరుతున్నారు.

## పాలన చేతకాకే కక్షసాధింపు రాజకీయాలు

**- కేటీఆర్‌కు సిట్ నోటీసులు - బిఆర్ఎస్ తీవ్ర ఖండన**

**- ఎన్ని నోటీసులైనా న్యాయపరంగా ఎదుర్కొంటాం**

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు : అనుముల భాస్కర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు అనుముల భాస్కర్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది పాలన చేతకాక ప్రజల దృష్టిని మళ్లించేందుకు చేస్తున్న కక్షసాధింపు రాజకీయాలేనని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు అనుముల భాస్కర్ విమర్శించారు.మొన్న హరీష్ రావు, నేడు కేటీఆర్కు నోటీసులు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్ట్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. రైతు సమస్యలు, యూరియా కొరత, రైతుభరోసా వంటి అంశాలను పక్కనపెట్టి అక్రమ కేసులతో వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆధారాలు లేవని న్యాయస్థానాలు చెప్పినా, రేవంత్ రెడ్డి సర్కార్ రాజకీయ ఒత్తిడితో పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగిస్తోందని అన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా న్యాయపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేస్తూ, కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అనుముల భాస్కర్ తెలిపారు.

## వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే మా ప్రథమ లక్ష్యం

**- నూతన రాష్ట్ర అధ్యక్షులు : అతికం రాజశేఖర్ గౌడ్**

**- తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర నూతన కమిటీని రాష్ట్ర వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు అందే బీరన్న ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, "గ్రామ, పట్టణ స్థాయిలో ప్రజలకు మొదటి మెట్టు వార్డు సభ్యులే. వారి సమస్యలు, హక్కులు, సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తాం. ప్రభుత్వ దృష్టికి వార్డు సభ్యుల సమస్యలను తీసుకెళ్లి న్యాయం చేయడమే మా ప్రధాన లక్ష్యం. సంఘాన్ని బలోపేతం చేస్తూ ప్రతి వార్డు సభ్యుడికి అండగా నిలుస్తాం" అని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మెస్రం భాస్కర్ (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా), రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పులింటి – మమత పెద్దులు (ఉమ్మడి నిజామాబాద్ జిల్లా), అధికార ప్రతినిధిగా పరంగి శైలజ (ఉమ్మడి నల్లగొండ జిల్లా)లను నియమించారు.రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా ఈర్ల శ్యామల, ప్రవీణ్ (పెద్దపల్లి జిల్లా), రాష్ట్ర కోశాధికారిగా బత్తిని అనిల్ గౌడ్ (రాజన్న సిరిసిల్ల జిల్లా) బాధ్యతలు చేపట్టారు.కార్యవర్గ సభ్యులుగా జి. యాకయ్య (ఉమ్మడి వరంగల్), ఆర్. వెంకన్న (ఉమ్మడి మెదక్), డి. శ్రీకాంత్ (కరీంనగర్ జిల్లా)లను ఎన్నుకున్నారు.న్యాయ సలహాదారులుగా కట్ట రమేష్, ఆడెపు దినేష్లను, గౌరవ సలహాదారులుగా జవారె రాహుల్, కొలుగూరి సూర్య కిరణ్, ఈర్ల రామచందర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మాజీ మేయర్ కు ధన్యవాదాలు తెలిపిన రాష్ట్రీయ వానరసేన నేతలు

**- జాగో భాగ్యనగర్ - చల్ల బాలాపూర్ ధర్మ రక్షణ సభకు 2 లక్షలు విరాళం ఇచ్చిన మాజీ మేయర్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి, పారిజాత నర్సింహారెడ్డి**



బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) రాజకీయాలకు అతీతంగా, కేవలం ధర్మ రక్షణ సంకల్పంతో నిర్వహిస్తున్న "జాగో భాగ్యనగర్ -- ఛలో బాలాపూర్" ధర్మ రక్షణ సభ కార్యక్రమం నిర్వహణ కోసం బడంగ్?పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రూ.2 లక్షలు విరాళంగా అందజేసిన సందర్భంలో రాష్ట్రీయ వానరసేన సంస్థ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసారు, ఈ సందర్భంగా వానరసేన సంస్థ సభ్యులు మాట్లాడుతూ ధర్మం కోసం, దేశ భద్రత కోసం మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అందించిన ఈ సహకారం ఎంతో స్ఫూర్తిదాయకమని రాష్ట్రీయ వానరసేన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# ఓటీటీలో హెబ్బా పటేల్ 'మారియో' మూవీ

టాలీవుడ్ బోల్డ్ బ్యూటీ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'మారియో' గతేడాది డిసెంబర్‌లో థియేటర్లలో విడుదలైంది. అనిరుధ్ శ్రీవాత్సవ్ హీరోగా, కల్యాణ్ జి గోగన దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా వెరైటీ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. సిల్వర్ స్క్రీన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రం కంటెంట్ పరంగా ఆసక్తిని రేపింది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకుల కోసం ఇప్పుడు 'మారియో' డిజిటల్ ఎంట్రీకి రెడీ అయింది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆహా ఈ సినిమా డిజిటల్ హక్కులను దక్కించుకోగా, తాజా సమాచారం ప్రకారం.. జనవరి 23 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ పోస్టర్‌లో హెబ్బా పటేల్ చేతిలో సిగరెట్‌తో ఊర మాస్ లుక్‌లో కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్‌లో ఆమె నటనతో పాటు యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తాయని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్‌లను ఇష్టపడే వారికి ఈ వీకెండ్‌లో 'మారియో' ఒక బెస్ట్ ఓటీటీ ఆప్షన్ అని చెప్పొచ్చు.

# నో చెప్పడం బలహీనత కాదు

నేటి సమాజంలో అందరి అంచనాలకు తగినట్లుగా ఉండాలనే ఒత్తిడిలో మహిళలు చాలాసార్లు తమ నిజమైన అభిప్రాయాలను పక్కన పెట్టేస్తున్నారు. ఈ పరిస్థితిపై ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ ఒక విలువైన సందేశాన్ని ఇచ్చారు.మహిళలకు ఉన్న గొప్ప బలం వారి స్వరం అని, తమకు నచ్చని విషయాలపై సంకోచం లేకుండా "లేదు" అని చెప్పగలగడమే నిజమైన ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని ఆమె అన్నారు. జీవితంలో మనం సాధించిన విజయాలే కాదు, మనకు ఇష్టం లేని వాటిని ధైర్యంగా తిరస్కరించిన సందర్భాలు కూడా అంతే ముఖ్యమని ఐశ్వర్య అభిప్రాయపడ్డారు. సమాజం విధించే అంచనాల వల్ల వెనకడుగు వేయకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె మహిళలకు సూచించారు.

ఏదైనా పని మనకు సరిపోకపోయినా లేదా నచ్చకపోయినా స్పష్టంగా "కాదు" అని చెప్పడం వల్ల మనపై మనకున్న నమ్మకం మరింత బలపడుతుందని ఆమె చెప్పారు. మహిళలు 'కాదు' అని చెప్పడం నేర్చుకోవాలని.. అదే మీ అసలైన బలం అని అన్నారు. ఇలా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, జీవితం మరింత ప్రశాంతంగా మారుతుందని ఆమె వివరించారు. ఇలాంటి అభిప్రాయాలనే మానసిక నిపుణులు కూడా వ్యక్తం చేస్తున్నారు. ప్రతిదానికీ ఒప్పుకోవడం వల్ల మానసిక ఒత్తిడి పెరిగి, పనిభారం అధికమవుతుందని వారు హెచ్చరిస్తున్నారు. మనకంటూ స్పష్టమైన పరిమితులు పెట్టుకున్నప్పుడే ఇతరుల నుంచి గౌరవం లభిస్తుందని, అవసరమైన చోట "కాదు" అని చెప్పడం మన జీవితాన్ని మరింత ప్రశాంతంగా, సంతృప్తిగా మారుస్తుందని ఐశ్వర్య సూచిస్తున్నారు.





# పెళ్లి చేసుకోకపోవడానికి అజయ్ దేవగన్ కారణం

సీనియర్ నటి టబు 50 ఏళ్లకు పైగా వయసు వచ్చినప్పటికీ ఇప్పటికీ పెళ్లి చేసుకోకుండా ఒంటరి జీవితమే గడుపుతున్న సంగతి తెలిసిందే. అయితే, తాను ఇంకా సింగిల్‌గా ఉండడానికి కారణం బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగన్ అని సరదాగా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న టబు తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలతో పాటు అజయ్ దేవగన్‌తో ఉన్న పాత స్నేహాన్ని గుర్తు చేసుకున్నారు. తనకు కేవలం 14 ఏళ్లు ఉన్నప్పటి నుంచే అజయ్ దేవగన్‌ను తెలుసునని టబు తెలిపారు. ఆ రోజుల్లో అజయ్ దేవగన్ తన కజిన్ సమీర్ ఆర్యతో కలిసి తనపై కాస్త అతిగా నిఘా పెట్టేవారని చెప్పారు. తనతో మాట్లాడేందుకు లేదా దగ్గరవడానికి ప్రయత్నించిన అబ్బాయిలను వాళ్లిద్దరూ కలిసి భయపెట్టి పంపించేవారని ఆమె గుర్తు చేసుకున్నారు. "వాళ్ల భయంతో అప్పట్లో ఎవరూ నా దగ్గరకు రాలేకపోయారు. అందుకే నేను ఈరోజు ఇలా ఒంటరిగా మిగిలిపోయాను.

అజయ్ తాను చేసిన పనికి ఇప్పటికైనా బాధపడతాడని ఆశిస్తున్నాను" అంటూ టబు చెప్పుకొచ్చింది. అయితే, అజయ్ దేవగన్ తన జీవితంలో ఎంతో నమ్మకమైన స్నేహితుడని, ఒక దశలో తనకు సరైన పెళ్లి సంబంధం చూడమని కూడా అతనిని అడిగినట్లు టబు వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు సరదాగా చేసినవైనా, అజయ్ దేవగన్‌తో టబుకు ఉన్న అనుబంధాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. టబు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తున్నాయి. ప్రస్తుతం పెళ్లిపై ఎలాంటి ఆలోచనలు లేకపోయినా, వరుస సినిమాలతో టబు తన కెరీర్‌లో మాత్రం బిజీగా కొనసాగుతున్నారు.

# కరాటే కళ్యాణిపై దాడి



టీటీడీ లక్కీ డ్రా పేరుతో ప్రచారం చేస్తూ అమాయకులను మోసం చేస్తున్న ఇద్దరిని నటి కరాటే కళ్యాణి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంటుండగా దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. అయితే, కరాటే కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాజాగా ఆమెపై దాడికి పాల్పడిన యూట్యూబర్ నరేందర్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన పోలీసులు. గతంలో నరేందర్‌పై మీర్‌పేటలో చైన్ స్నాచింగ్ కేసు కూడా నమోదైనట్లుగా తెలుస్తోంది. కాగా, ఇద్దరు వ్యక్తులు మంగళవారం నాడు ఆదిభట్ల వండర్‌లా పరిసరాల్లో 'టీటీడీ లక్కీ డ్రా' అంటూ కూపన్లు, బహుమతుల పేరుతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. వారు నిర్వహించే లక్కీ డ్రాకు టీటీడీకి సంబంధం ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తూ.. జనాల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. అయితే అప్పటికే నిందితుల మీద కరాటే కళ్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వారు ఆదిభట్ల వండర్‌లా వద్ద కనిపించడంతో ఆమె వారి వద్దకు వచ్చి ప్రశ్నించగా.. మహిళ అని చూడకుండా ఆమె ఒంటిపై ఉన్న చున్నీ లాగేసి దాడికి యత్నించారు. దీంతో కరాటే కళ్యాణి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. తాజాగా నిందితుడు నరేందర్‌ను అదపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# గాయనిగా రవీనా టాండన్ కుమార్తె



'శ్రీనివాస మంగాపురం' సినిమాతో త్వరలో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించడానికి సిద్ధమవుతోంది రవీనా టాండన్ కుమార్తె, యువకథానాయిక రషా థడానీ. ఇప్పుడామె గాయనిగా మరో కొత్త పాత్రలోకి అడుగుపెట్టింది. రషా, 'ముంజ్య' ఫేమ్ అభయ్ వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'లైకే లైకా'. ఈ రొమాంటిక్ కామెడీ డ్రామాకు సౌరభ్ గుప్తా దర్శకత్వం వహిస్తున్నారు. "ప్రేమ.. నమ్మకం.. బాధ" అంటూ ఇటీవలే విడుదలైన పోస్టర్లు సినిమాపై అంచనాల్ని పెంచాయి. తాజాగా ఈ చిత్రం నుంచి 'చాప్ తిలక్' అంటూ సాగే పాటను ఇటీవల విడుదల చేసింది చిత్రబృందం. ఈ గీతాన్ని రషానే స్వయంగా ఆలపించడం విశేషం. ఈ ప్రేమకథా చిత్రం ఈ వేసవిలో విడుదల కానున్నట్లు ఇటీవలే చిత్ర వర్గాలు ప్రకటించాయి. భావన తల్వార్, రాఘవ్ గుప్తా సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## అప్పటి వరకూ తలదించుకొనే పనిచేస్తా!



తన పనితో ప్రభావం చూపానని భావించే రోజు వరకూ తలదించుకొని కష్టపడి పనిచేస్తూనే ఉంటానని అంటోంది యువ కథానాయిక సారా అర్జున్. బాలనటిగా పలు చిత్రాలతో ఇప్పటికే సుపరిచితమైన ఈ తార.. ఇటీవలే 'ధురంధర్'తో తొలిసారి కథానాయికగా తెరపై మెరిసింది. ఇందులో రణ్‌వీర్‌సింగ్ సరసన కనిపించి.. తన నటనకు గాను ప్రశంసలు అందుకుందీమె. ఈ జోరులోనే త్వరలో 'యుఫోరియా' సినిమాతో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించనుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఓ కార్యక్రమంలో పాల్గొన్న సారా మాట్లాడుతూ.. "కెరీర్‌లో ఇంకా నేను ప్రారంభ దశలోనే ఉన్నా. అందుకే నా నటనతో ప్రేక్షకులపై ప్రభావం చూపించాలని మాత్రమే కోరుకుంటున్నా. అది ఎలా అనేది నా చేతుల్లో లేదు. నా వృత్తితోనే గుర్తింపు పొందాలనుకుంటున్నా. ఎంచుకునే ప్రతి ప్రాజెక్ట్‌లోనూ మార్పును చూడను. మనం రోజూ పరిణితి చెందుతూనే ఉంటాం. కాబట్టి మార్పు కూడా రోజూ జరుగుతూనే ఉంటుంద"ని చెప్పుకొచ్చింది.

# 'డెకాయిట్' రిలీజ్ డేట్ ఫిక్స్

హీరో అడివి శేష్ త్వరలో 'డకాయిట్'తో అలరించబోతున్నారు. ఈ చిత్రంతో షానియల్ డియో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుండగా, దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఒక ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. తాజాగా మృణాల్ ఠాకూర్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తి చేసుకున్నారు. ఒక భారీ షెడ్యూల్‌లో ఆమె తన షూటింగ్ పార్ట్‌ని ఫినిష్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆమెకు ఘనంగా సెండ్ అఫ్ ఇచ్చింది. అలాగే ఆమె ఇక అన్ని ప్రమోషనల్ యాక్టివిటీస్‌లో భాగమవుతారు. అలాగే ఆమె తన పాత్రకు తెలుగు, హిందీ రెండు భాషలలో డబ్బింగ్ కూడా చెబుతున్నారు అని చిత్ర యూనిట్ తెలిపింది. ఇటీవల మేకర్స్ రిలీజ్ చేసిన సినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. శేష్ డిఫరెంట్ అవతార్, రఫ్ లుక్స్, మాస్ యాటిట్యూడ్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, అతుల్ కులకర్ణి, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పిస్తోంది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రం తెలుగు నూతన సంవత్సరం అయిన ఉగాది పండుగ సందర్భంగా గ్రాండ్‌గా విడుదలవుతోంది.



# హిందూ అబ్బాయితో ప్రేమలో ఉన్నాను



'జాతి రత్నాలు' సినిమాతో ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకున్న 'చిట్టి' (ఫరియా అబ్దుల్లా). ఇప్పుడు తన రియల్ లైఫ్ లవ్ స్టోరీని బయటపెట్టి అందరికీ షాకిచ్చింది. పొడవాటి విగ్రహం, ఆకర్షణీయమైన రూపంతోనే కాకుండా.. నటన, డ్యాన్స్, ర్యాప్ సింగింగ్‌తో మల్టీ టాలెంటెడ్ అనిపించుకుంటున్న ఈ హైదరాబాదీ భామ తన పర్సనల్ లైఫ్ గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. తాను ఒక హిందూ అబ్బాయితో డేటింగ్‌లో ఉన్నానని, ఆ వ్యక్తి సినీ పరిశ్రమకే చెందిన ఒక యంగ్ కొరియోగ్రాఫర్ అని వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రొఫెషనల్ పార్ట్‌నర్‌షిప్ నుంచి ప్రేమ వరకు.. ఫరియా తన ప్రియుడి గురించి చెబుతూ.. తమ బంధం కేవలం ఒక సాధారణ ప్రేమ వ్యవహారం కాదని, అదొక గొప్ప 'పార్ట్‌నర్‌షిప్' అని పేర్కొంది. "నేను ఈ మధ్య కాలంలో మ్యూజిక్, డ్యాన్స్, ర్యాప్ పాటల్లో ఇంతగా రాణిస్తున్నానంటే దానికి కారణం ఆయనే. కేవలం నటిగా మాత్రమే కాకుండా నాలోని ఇతర కళలను వెలికితీయడంలో ఆయన ప్రోత్సాహం ఎంతో ఉంది. మేమిద్దరం ఒక టీమ్‌లా కలిసి వర్క్ చేస్తాం," అని చెప్పుకొచ్చింది. ఇండస్ట్రీలో ఉంటూనే తన వృత్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేయడంలో తన ప్రియుడు అందించే సలహాలు తనకు ఎంతో కీలకమని ఆమె తెలిపింది. ముస్లిం మతానికి చెందిన ఫరియా, హిందూ అబ్బాయితో ప్రేమలో ఉండటంపై స్పందిస్తూ.. మతాల కంటే మానసిక అనుబంధమే ముఖ్యం. మా బంధాన్ని కేవలం ఒక అఫైర్‌గా నేను చూడను. ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే జీవితకాల భాగస్వామ్యం," అని స్పష్టం చేసింది. ఈ ప్రకటనతో ఆమె ప్రియుడైన ఆ కొరియోగ్రాఫర్ ఎవరనే ఆసక్తి ఇప్పుడు నెటిజన్లలో పెరిగిపోయింది.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్



ధర్పల్లి( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల ప్రైమరీ స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ ధర్పల్లి లోగల ప్రైమరీ స్కూల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సరైనవిగా వంటలు చేసి అందిస్తున్నారా అని ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ వంటల ఏజెన్సీ వారి దగ్గరికి వెళ్లి వాళ్ళు వండిన అన్నము కూరలు ఎలా ఉన్నాయని తిని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ నేటి పిల్లలు రేపటి పౌరులు ఈ పౌరులే దేశానికి వెన్నుముక లాంటి వాళ్ళు వారికి సరైన పౌష్టికాహారం అందించడమే మా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ఆయన అన్నారు. ఏజెన్సీ వారు కక్కుర్తి పడకుండా మెనూ ప్రకారం వంటలు చేసి అందించాలని ఆయన వారిని కోరారు.ఆయనతో పాటు ఎంఈఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అన్ని శాఖలు సమీక్షా సమావేశం

శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లపై తిరుపతి జిల్లా కలెక్టర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అన్ని శాఖలు సమీక్షా సమావేశం. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. శ్రీకాళహస్తిలో ఫిబ్రవరి 10 నుంచి 23 వ తేది వరకు మహాశివరాత్రి ఉత్సవాలు పెద్ద ఎత్తున సామాన్య భక్తులకు పెద్ద పీఠ వేస్తూ దర్శనం కల్పించేలా అన్ని చర్యలు గత ఏడాది ఘనంగా అన్ని శాఖల సమన్వయంతో నిర్వహించారు టౌన్ ఏరియా అంతా శివ నామ స్మరణం తో ఉండాలి ఎలాంటి ఫ్లెక్సీలు ఉండరాదు ఏ ఒక్క బాల్య వివాహం కూడా జరగరాదు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సూచనలు మంచి వాతావరణం లో బ్రహ్మోత్సవాలు నిర్వహించేలా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు జిల్లా ఎస్.పి సుబ్బరాయుడు బ్రహ్మోత్సవాల విజయవంతానికి సమన్వయంతో కృషి చేద్దాం ఆలయ ఈ వో బాపిరెడ్డి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేలా అందరి సహకారంతో ముందుకు వెళ్తాం ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ శ్రీకాళహస్తి, జనవరి 22 గత సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ఈ సంవత్సరం కూడా అదే తరహాలో బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తూ. పటిష్టంగా ఏర్పాట్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్





వెంకటేశ్వర్ పేర్కొన్నారు. దేవస్థానం పాలక మండలి ఈ వో మాట్లాడుతూ. బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, బ్రహ్మోత్సవాలలో వివిధ అవసరాలను వివరించి అధికారులకు ప్రత్యేక సూచనలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఆలయ తరఫున సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యతవిస్తూ మంచి వాతావరణంలో దర్శన భాగ్యం కల్పించేలా అందరి సహకారంతో ముందుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. సామాన్య భక్తులకు దర్శనం కల్పిస్తూ విఐపి లకు నిర్దేశించిన సమయాలను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. గురువారం ఉదయం స్థానిక శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలోని ఆలయ ఆవరణం లో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు 2026 నిర్వహణపై వివిధ శాఖల సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ , ఎస్.పి సుబ్బరాయుడు , ఆలయ ఈవో బాబిరెడ్డి, ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆర్డీఓ శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, పాలక మండలి సభ్యులతో కలసి జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరశీ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలు అన్ని శాఖల సమన్వయంతో కొత్తగా ఏర్పాటు అయిన బోర్డు సభ్యులు సహకారం, సలహాలతో నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## ప్రతి బాలికలను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

**కేజీబీవీ, మోడల్ స్కూల్స్ నిర్వాహకులకు కలెక్టర్ హితవు**




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) కస్తుర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ లో చదువుకుంటున్న ప్రతి బాలికను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతూ, వారి బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేయాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి నిర్వాహకులకు హితవు పలికారు. విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్ళను సాధికారతతో దీటుగా ఎదుర్కోవడం, బాలికల్లో మానసిక స్థైర్యం పెంపొందించడం, నాయకత్వ లక్షణాలను కలిగి ఉండడం తదితర అంశాలపై కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్స్ కేర్ టేకర్లు, వార్డెన్లకు విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కపిల హోటల్ లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. ఈ నెల 19 నుండి 23 వరకు ఐదు రోజుల పాటు ఆయా అంశాలలో అందిస్తున్న శిక్షణ గురించి విద్యా శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. క్షేత్రస్థాయిలో కేజీబీవీ బాలికలకు ఎదురైన పలు సున్నితమైన సమస్యలను పరిష్కరిస్తూ, వారిని మానసికంగా కుంగుబాటుకు గురి కాకుండా తీసుకున్న చర్యల గురించి ఈ సందర్భంగా పలువురు స్పెషల్ ఆఫీసర్లు ఆయా ఉదంతాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ళు బాలికల సామాజిక, మానసిక వృద్ధికి వికాస కేంద్రాలుగా దోహదపడాలని, కేవలం చదువులోనే కాకుండా అన్ని అంశాలలో విద్యార్థినులను ప్రతిభావంతులుగా తయారు చేయాలని నిర్వాహకులకు ఉద్బోధించారు. బాలికలు అనేక సమస్యలతో సతమతం అవుతారని, వారి పట్ల ఆప్యాయతను చూపితే తమ ఇబ్బందులను నిర్భయంగా చెప్పుకుంటారని, తద్వారా వాటిని పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. విద్యార్థినుల మానసిక స్థితి, ప్రవర్తనను గమనిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. బాలికలపై లైంగికపరమైన దాడులకు సంబంధించిన కేసులలో ఎక్కువగా దగ్గరి సంబంధీకులే అఘాయిత్యాలకు ఒడిగడుతున్నందున, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి ప్రతి బాలికకు పరిపూర్ణమైన అవగాహన కల్పించాలన్నారు. సానుకూల దృక్పథంతో వారు ముందుకు సాగేలా విద్యార్థి దశ నుండి వారి ఆలోచనలను తీర్చిదిద్దుకునేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జీసీడీఓలు భాగ్యలక్ష్మి, సుకన్య, విజయలక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్స్ కేర్ టేకర్లు, వార్డెన్లు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా నేతలతో కేటీఆర్ ను కలిసిన సర్పంచ్ అనుముల భాస్కర్

**- మండల కార్యకర్తల కృషిని గుర్తు చేసిన కేటీఆర్**

**-త్వరలోనే నీలోజిపల్లి గ్రామాన్ని సందర్శిస్తానని కేటీఆర్ హామీ**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల భాస్కర్ గురువారం హైదరాబాద్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక ఉమా కొండయ్య, మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్లు పాల్గొని కేటీఆర్కు పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, “నీలోజిపల్లి గ్రామాన్ని త్వరలోనే సందర్శిస్తాను. మండలంలోని పార్టీ నాయకులు, నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలందరికీ నా శుభాకాంక్షలు తెలియజేయండి. బిఆర్ఎస్ పార్టీ కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలి” అని అన్నారు. అలాగే, “ప్రజల సమస్యలే పార్టీకి ప్రాధాన్యం. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలి. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ మరింత శక్తివంతంగా ప్రజల మధ్య ఉండాలి” అని కేటీఆర్ పేర్కొనడం సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న కార్పొరేట్ , ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి

**పి డి ఎస్ యూ నిజామాబాద్ నగర కమిటీ**




నిజామాబాద్(ప్రశ్న న్యూస్)పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ నిజామాబాద్ నగర అధ్యక్ష, కార్యదర్శులు సిర్రం పవన్ కుమార్, డి సాయి కిరణ్ లు మాట్లాడుతూ జిల్లాలో నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్ చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవలనీ, ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియకుండానే 2026– 27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను చేపడుతున్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు ముందస్తుగానే వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు , బహిరంగానే బోర్డులు పెట్టి మరి అడ్మిషన్ చేస్తున్నారు.అనేక పాఠశాలలు టెక్నో, ఈ టెక్నో, ఒలంపియాడు , డీజీ,ఇంటర్నేషనల్, ప్రైమ్ పేర్లతో కొనసాగుతున్న ఇలాంటి తోక పేర్లు కొనసాగించవద్దని జీవో 1,జీవో 100, విద్యాహక్కు చట్టం వంటివి తెలుపుతున్నాయి. విద్య హక్కు చట్ట ప్రకారం 25% అడ్మిషన్లు పేద బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా ఇవ్వాలి కాని ఏ ఒక్క విద్యాసంస్థలలో అమలు కావడం లేదనీ అన్నారు. ప్రతి విద్యా సంస్థలో క్వాలిఫై టీచర్స్ ఉండాలి. లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ ముందుస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ లపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్, రాజు,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ నేతృత్వంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో రహదారి రక్షకుడు “అనే శిక్షణ కార్యక్రమం “ సేవ్ లైఫ్ ఫౌండేషన్ “( ఢిల్లీ ) వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రక్షణ గురించి ప్రతి ఒక్కరు అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని అలా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు.ప్రతి చిన్న ప్రమాదము ఒక అనుభవము కావాలని , ఏ ప్రమాదము జరిగినా దాని తక్కువ అంచనా వేయవద్దని సూచించారు. ప్రమాద సంఘటన జరిగిన అనంతరము బాధితులను అంబులెన్స్లో తరలించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను నిబంధనలు తెలిపారు.

సుప్రీం కోర్టు గైడ్లైన్స్ ప్రకారము 2016 చట్టం ప్రకారము రహదారి భద్రత నిబంధనలు తూ.చా తప్పకుండా పాటించాలని , ప్రభుత్వం నుంచి అందించే ప్రోత్సాహాలు , పారితోషకం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, దీనితోపాటు శతకాత్రులకు ప్రభుత్వం నుండి వచ్చే ఉచిత వైద్యం కోసము తెలియజేశారు.

సి పి ఆర్ ఏ విధంగా ఉపయోగించాలో క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి , ట్రాఫిక్ సిఐ పి. ప్రసాద్ , ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎమ్. వినోద్ , ఎస్సై సంజీవరావు , సేవ్ లైఫ్ ఫౌండేషన్ అధికారులు ఏంజెల్ భాటియా , శివమ్ సింగ్ , వర్మా ( ఈ డార్ ) ఆటో డ్రైవర్లు ( ప్యాసింజర్స్ మరియు గూడ్స్ ) , ఆర్టీసీ డ్రైవర్లు , లారీ డ్రైవర్లు , అంబులెన్స్ డ్రైవర్లు , ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఎగిరిన డ్రోన్, పెరిగిన ఆత్మవిశ్వాసం



పటాన్చెరు (ప్రశ్న న్యూస్)డ్రోన్ బూట్ క్యాంపు నాలుగో రోజు, గీతం విద్యార్థులు డ్రోన్ అసెంబ్లీపై స్వీయ అవగాహనను ఏర్పరచుకోవడంతో పాటు, వాటిని ఎగరవేయడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిపుణుల మార్గదర్శనంలో, ఏడు క్వాడ్ ఎక్స్ కాప్టర్లను విజయవంతంగా పరీక్షించారు. డ్రోన్ నిర్మాణం, పనితీరు పరీక్షలో విలువైన ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు.జీపీఎస్ ఆధారిత హెక్సాకాప్టర్ ను ఎగరవేయడానికి విద్యార్థులకు అవకాశం ఇచ్చారు. ఇది పరిశ్రమ స్థాయి డ్రోన్లలో ఉపయోగించే అధునాతన నావివేషన్, విమాన స్థిరీకరణ, నియంత్రణ వ్యవస్థలను తెలుసుకునే వీలు కల్పించింది. దీనికి అదనంగా, ప్రాథమిక విమాన నియంత్రణలు, యుక్తి పద్ధతులను అర్థం చేసుకుంటూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా బుల్లి (నానో) డ్రోన్ ఫ్లయింగ్ కార్యక్రమాలను నిర్వహించారు.మొత్తంమీద, డ్రోన్ బూట్ క్యాంపు పరిశ్రమ ఆధారిత శిక్షణను అందించడమే గాక, డ్రోన్ సాంకేతికతలో సైద్ధాంతిక జ్ఞానాన్ని, వాస్తవ-ప్రపంచ వినియోగం మధ్య ఉన్న అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించింది.

## గ్రామాభివృద్ధికి తోడ్పడిన రామలింగం - కమలమ్మ దంపతులు

**- కుమారుని జ్ఞాపకార్థం మహిళా సంఘం భవనానికి భూమి వితరణ**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంకు చెందిన కొలుపుల రామలింగం-కమలమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ మూడు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. తమ కుమారుని జ్ఞాపకార్థం గ్రామాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో గ్రామంలోని మహిళా సంఘం భవన నిర్మాణానికి రెండు గుంటల భూమిని గ్రామ సర్పంచ్, పాలకవర్గం సభ్యుల సమక్షంలో వారు వితరణ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మాట్లాడుతూ, “తమ వ్యక్తిగత దుఃఖాన్ని సామాజిక సేవగా మార్చి గ్రామానికి శాశ్వత ఆస్తి అందించిన రామలింగం-కమలమ్మ దంపతుల సేవ ఆదర్శనీయం. మహిళా సంఘం భవనం ద్వారా గ్రామ మహిళలకు ఆర్థిక స్వావలంబన, సంఘబలం పెరుగుతాయి. ఇలాంటి సేవా భావన మరెందరికో ప్రేరణగా నిలుస్తుంది” అని తెలిపారు.

## నగర పంచాయతీ సమరానికి సమాయత్తం

**ముత్తంగి జిన్నారంలలో కార్యకర్తల సమావేశ**

**ముఖ్యఅతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి**

**కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ**

**ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో**



పటాన్చెరు(ప్రశ్న న్యూస్) మున్సిపల్ సమరానికి సమాయత్తమవుతూ ఇంద్రేశం ఇస్నాపూర్ జిన్నారం గడ్డపోతారం గుమ్మడిదల మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశము ఏర్పాటు చేసినట్టుగా కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. 23 గురువారం ఉదయం ముత్తంగి పిఎసర్ గార్డెన్స్ లో ఇంద్రేశం ఇస్నాపూర్ మున్సిపాలిటీలకు చెందిన కార్యకర్తలతో సమావేశం జరగనుందని అనంతరం ఎసర్ ఫంక్షన్ హాల్ లో జిన్నారం గడ్డపోతారం గుమ్మడిదల మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి వివేక్ వెంకటస్వామి, డిసిసి నిర్మల జగ్గారెడ్డి మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు పాల్గొంటున్నారని ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంస్థల నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# బీజేపీ కార్పొరేటర్ కనుసైగల్లో
# అక్రమ నిర్మాణాల రాజ్యం

**గాంధీనగర్‌లో 'నీతి-నిజాయితీ'కి సవాల్ విసురుతున్న అవినీతి ముసుగు**

**అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్ళవద్దని కార్పొరేటర్ భర్త హెచ్చరిస్తున్నారని అధికారుల ఆరోపణ**

**మాకు సంబంధమే లేదంటున్న కార్పొరేటర్ భర్త వినయ్**








ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్) బీజేపీ పార్టీ నీతి, నిజాయితీ, అవినీతి రహిత పాలన అంటూ బహిరంగ సభల్లో గొంతెత్తే రాష్ట్ర నాయకుల మాటలకు గాంధీనగర్ డివిజన్?లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు పూర్తి విరుద్ధంగా కనిపిస్తున్నాయి.గాంధీనగర్ బీజేపీ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. గాంధీనగర్ డివిజన్ కమర్షియల్ ప్రాంతం కావడంతో అక్రమ నిర్మాణాలు చేసి హాస్టల్స్ ఇతర వ్యాపార సంస్థలకు ఉపయోగించుకుంటారని రెసిడెన్షియల్ రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏకంగా ఐదు ఆరు అంతస్తులు నిర్మించడం జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### అక్రమ నిర్మాణాల వద్దకు అధికారులే భయపడే పరిస్థితి

గాంధీనగర్ డివిజన్ పరిధిలో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న భారీ అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్లాలంటే టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది వెనకడుగు వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
కారణం ఏమిటంటే అక్రమ నిర్మాణాల వద్దకు వచ్చిన అధికారులను "వద్దంటూ" బెదిరిస్తూ, రాజకీయ ఒత్తిళ్లతో వెనక్కి పంపిస్తున్నారని కార్పొరేటర్ భర్త వినయ్ కుమార్ పై జిహెచ?ంసి అధికారులు, ఇబ్బంది స్థానికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

### నోటీసులు కాగితాలకే పరిమితం.. కూల్చివేతలు ఎందుకు లేవు.?

అక్రమ నిర్మాణాలపై ముషీరాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు రికార్డుల్లో ఉన్నా, వాస్తవంగా మాత్రం కూల్చివేతలు జరగడం లేదని, సెట్టిల్మెంట్లతోనే వ్యవహారం ముగుస్తోందన్న అనుమానాలు బలపడుతున్నాయి. మున్సిపల్ చట్టాలు, జిహెచ‌ంసి నిబంధనలు కేవలం సామాన్యులకేనా.? అధికార పార్టీ నాయకులకు, కార్పొరేటర్లకు వర్తించవా.? అన్న ప్రశ్నలు ప్రజల్లో ఉద్భవిస్తున్నాయి. అధికారులు కార్పొరేటర్ భర్త పేరు చెప్పి తప్పించుకుంటున్నారా. లేక వాస్తవంగా వాళ్లకు రాజకీయ వత్తిళు ఉన్నాయా.? అన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారులు, సిబ్బంది అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల పేరు ఉపయోగించుకుంటున్నారని ఈ రెండు తప్పితే కోర్టు స్టే ఉందంటూ చెప్పడం అధికారులకు సర్వసాధారంగా మారింది ఇక ఏసిపి దేవేందర్ అక్రమ నిర్మాణాలలో వందల కోట్లు సంపాదించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఏసీబీపై పూర్తిస్థాయిలో విచారణ చేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### 'షాడో పాలన' నడుస్తోందా.?

గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అధికారికంగా ఆదేశాలు ఇవ్వకపోయినా,
అంతర్గత కనుసైగలు, మాటల హెచ్చరికలతోనే అధికారులు మౌనం పాటిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని మరి వాటిని కట్టడి చేయాలని కార్పొరేటర్ కు చిత్తశుద్ధి లేదా.? ఇంతే అధికారులకు ఎందుకు లిఖితపూర్వకంగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని తెలపలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.
ఇదే గాంధీనగర్‌లో ఒక రకమైన షాడో పాలన కొనసాగుతోందన్న విమర్శలకు బలాన్నిస్తోంది.
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రులు గమనించరా.?
అవినీతి లేని పాలనను నినాదంగా పెట్టుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి, కేంద్ర మంత్రులకు
ఈ కార్పొరేటర్ చుట్టూ తిరుగుతున్న అవినీతి ఆరోపణలు కనిపించడం లేదా.?
లేదా రాజకీయ లెక్కల కోసం కళ్లకు గంతలు కట్టుకున్నారా.?
అంటూ స్థానిక ప్రజలు నిలదీస్తున్నారు.
ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతాలు
అక్రమ నిర్మాణాలను ప్రశ్నించిన సామాన్యులపై ఒత్తిళ్లు,
ఫిర్యాదు చేసిన వారిని, పత్రికలలో కథనాలు రాసిన రిపోర్టర్లను బెదిరింపులు చేయడమే నిజమైతే,
ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరమైన సంకేతమని సామాజిక వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

### పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ చేస్తే వాస్తవాలు బయటికి వస్తాయి..

గాంధీనగర్ డివిజన్‌లోని జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై విజిలెన్స్ విచారణ చేయించాలని అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండాకఠిన చర్యలు తీసుకోవాలని లేకపోతే రాజకీయ నాయకుల పేరుతో అధికారులే అవినీతికి పాల్పడుతున్నారా.? తీర్చాలనిఅధికార పార్టీ అయిన సరేచట్టం అందరికీ సమానమేనని నిరూపణ చేసే బాధ్యత జోనల్ కమిషనర్, కమిషనర్ పై ఉంది. జహావర్ నగర్ పక్కింటి నెంబర్ 1-1-2/11/1 భారీ అక్రమ నిర్మాణం జరుగుతుందని అధికారులు సీజ్ చేశారని అయితే రాజకీయ నాయకులు అండతో నిర్మాణ పనులు యధావిధిగా జరుగుతున్నాయ జరుగుతున్నాయి, అశోక్ నగర్ రహదారిపై పక్కింటి నెంబర్ 1-10-196/కె అక్రమ సెల్లార్, అక్రమ అంతస్తులతో రహదారిపై భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంది అధికారులు పూర్తిగా నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులను వివరణ కోరగా కార్పొరేటర్ భర్త మమ్ములను అడ్డుకుంటున్నారని అక్రమ నిర్మాణాలకు అండగా ఉన్నారని తెలపడం విస్మయాన్ని కలిగిస్తోంది. నీతి-నిజాయితీ పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకులు, తమ పార్టీలోనే జరుగుతున్న ఈ ఆరోపణలపై స్పందించకపోతే రాబోయే మున్సిపల్ ఎన్నికలలో
ప్రజల విశ్వాసం కోల్పోవడం ఖాయమన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

**అక్రమ నిర్మాణాలపై మాకు సంబంధం లేదు..**

**కార్పొరేటర్ భర్త వినయ్ కుమార్**

గాంధీనగర్ డివిజన్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తమకు సంబంధం లేదని ఏనాడు అక్రమ నిర్మాణాల వద్ద వసూలు చేసిన దాఖలాలు లేవన్నారు. అధికారులు కార్పొరేటర్ భర్త వినయ్ పేరు చెప్పడం బాధాకరమన్నారు. వాళ్ళ విధులు వారు నిర్వహించకుండా రాజకీయ నాయకుల పేరు చెప్పడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆక్రమణలపై హైడ్రా కొరడా

**- ఒకే రోజు రెండు చోట్ల చర్యలు**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో ఆక్రమణలపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. ఒకే రోజు రెండు వేర్వేరు ప్రాంతాల్లో చర్యలు చేపట్టింది. గచ్చిబౌలిలో ఓ విలువైన పార్కు స్థలాన్ని కాపాడగా, శామీర్‌పేటలో ఏళ్లుగా మూతపడిన రహదారికి విముక్తి కల్పించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అధికారులు ఈ చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే, గచ్చిబౌలి టెలికాం నగర్‌లో 1982 నాటి లేఅవుట్?లో 4000 గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. అయితే, కాలక్రమేణా ఇందులో 1500 గజాలు ఆక్రమణకు గురై నిర్మాణాలు వెలిశాయి. మిగిలిన 2500 గజాల స్థలాన్ని కూడా కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో స్థానికులు హైడ్రా ప్రజావాణిని ఆశ్రయించారు. కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో రెవెన్యూ, జీహెచ?ంసీ అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. లేఅవుట్ ప్రకారం అది పార్కు స్థలమని నిర్ధారించుకుని, 2500 గజాల స్థలంలోని ఆక్రమణలను తొలగించారు. భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఫెన్సింగ్ వేసి, 'పార్క్ స్థలం' అని బోర్డును ఏర్పాటు చేశారు. మరో ఘటనలో, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని ఫ్రెండ్స్ కాలనీలోనూ హైడ్రా చర్యలు చేపట్టింది. 1987 నాటి లేఅవుట్‌లోని 20 అడుగుల రోడ్డును కొందరు ఆక్రమించి గోడలు, గేటు నిర్మించారు. దీనిపై ప్రజావాణికి ఫిర్యాదు అందడంతో హైడ్రా అధికారులు గురువారం ఆక్రమణలను తొలగించి, రహదారిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. గత 15 ఏళ్లుగా ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, హైడ్రా చొరవతో తమ సమస్య తీరిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## కోటరీని నమ్మితే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు

**- ఈడీ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన విజయసాయి**




అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ఆరోపణల నేపథ్యంలో ఎన్?ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరైన వైసీపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేయడంతో పాటు, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారి వల్లే పార్టీకి ఈ దుస్థితి దాపురించిందని, ఆ కోటరీ మాటలు నమ్మితే జగన్ మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమని తేల్చిచెప్పారు. గత ఏడాది రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన విజయసాయి రెడ్డి, ఆ నిర్ణయంపై యూ-టర్న్ తీసుకున్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని, జూన్ తర్వాత తన రాజకీయ భవిష్యత్ ప్రణాళికలను వెల్లడిస్తానని స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్ విచారణలో భాగంగా ఈడీ అధికారులు తనను ప్రశ్నించారని, అయితే అసలు ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని తాను భావించడం లేదని అధికారులకు చెప్పినట్లు వెల్లడించారు. మిథున్ రెడ్డి కోరిక మేరకు శ్రీధర్ రెడ్డి కంపెనీకి సిఫారసు చేసిన మాట వాస్తవమేనని, కానీ రూ.100 కోట్లు ఏర్పాటు చేయాలని జగన్ తనతో ఎన్నడూ చెప్పలేదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఈ సందర్భంగా జగన్ చుట్టూ ఉన్న కోటరీపై విజయసాయి రెడ్డి తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేశారు. "జగన్ చుట్టూ ఉన్న కోటరీ పెట్టే వేధింపులు, అవమానాలు తట్టుకోలేకపోయాను. ఆ కోటరీయే నన్ను పొగబెట్టి నెమ్మదిగా పార్టీ నుంచి బయటకు పంపించింది. కోటరీలోని కొందరు ఇప్పటికీ తింటూనే ఉన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నాకు ఇప్పుడు గౌరవం లేకుండా పోయింది. ఈ కోటరీ మాటలు నమ్మడం కొనసాగిస్తే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు" అని ఘాటుగా విమర్శించారు.తాను 'నంబర్ 2' అనే మాట వాస్తవమేనని, కానీ, కేవలం తనపై కేసులు వచ్చినప్పుడు, వాటిని ఎదుర్కోవడానికి మాత్రమే తనను నంబర్ 2గా ప్రచారం చేశారని వాపోయారు. కానీ లాభాలు పంచుకోవడంలో మాత్రం తన స్థానం వంద తర్వాతనే అని అన్నారు. ఇక 'ప్రలోభాలకు లొంగిపోయారు' అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని, ఆ వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకుంటేనే తదుపరి ఆలోచన ఉంటుందని షరతు విధించారు. టీడీపీ కూటమిని విడగొడితేనే జగన్‌కు మళ్లీ అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషణ చేశారు. తనకు విశాఖలో ఒక అపార్ట్‌మెంట్ తప్ప మరేమీ లేదని, ఏడాదిగా వ్యవసాయం చేసుకుంటున్నానని, సంబంధం లేని విషయాల్లో తనను ఇరికించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విజయసాయి రెడ్డి వ్యాఖ్యలు ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

# ప్రధాన రహదారిపై పావురాల దుర్గంధం

**- శ్వాసకోశ సమస్యలతో ప్రజల అవస్థలు.**

**- ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన పావురాలు**

**- ఎస్ ఆర్ నగర్ ప్రధాన రహదారిపై భారీగా పెరిగిన పావురాలు**

**- పావురాల వల్ల రోడ్లపై వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు**

**- మెట్రో రైల్ పైలట్ లకు తీవ్ర అసౌకర్యంగా మారిన పావురాలు**

**-ఈ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతుడడంతో శ్వాసకోశ సమస్యలతో ప్రజల పాట్లు**

**-సోయి లేని సంబంధిత అధికారులు**





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆనందం కోసం, విశ్వాసాలను అనుసరించి పావురాలను పెంచడం, వాటికి ఆహారం అందించడం అనాదిగా వస్తున్న సంప్రదాయంగా మారింది. గతంతో పోల్చుకుంటే నగరాలు, పట్టణాల్లో పావురాల సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే పావురాలు ఉన్నచోట మనుషులకు అనారోగ్య సమస్యలు వస్తు ప్రాణాంతకంగా మారుతుండడం, వీటితో పోటీ పడలేక వివిధ పక్షి జాతులు కనుమరుగవుతుండడం గమనార్హం. దీంతో ప్రభుత్వం పావురాల పెరుగుదలను నియంత్రించే చర్యలు చేపట్టడం హర్షణీయం. అయితే క్షేత్రస్థాయిలో ఈ చర్యలు ఎంతవరకు సత్ఫలితాలు ఇస్తున్నాయనేది మాత్రం రహస్యంగా మిగిలి పోయిన ప్రశ్న.

### పావురాలతో పొంచిఉన్నా ముప్పు

హైదరాబాద్ మహానగరంలో పావురాల వల్ల ఆయా పరిసరాల్లో నివసించే ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తి, అలెర్జీలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. దీంతో నగరంలో పలు ప్రాంతాల్లో ఉన్న కబూతర్ ఖానాలను (పావురాలకు దాణా వేసే ప్రాంతం) మూసివేశారు. ఇక పావురాలకు వేసున్న దాణా కుళ్లిపోవడం, పావురాల రెట్టతో దుర్గంధం వెదజల్లడంతో పాటు వాటి శరీరంపై ఉండే సూక్ష్మజీవులు మనిషి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నగరాలు, పట్టణాల్లో పావురాల వల్ల అపరిశుభ్రత పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దేశంలో చాలావరకు హైపర్ సెన్సిటివిటీ న్యుమోనైటిస్ కేసులకు పావురాలే కారణమని, పావురాల రెట్టలు, ఈకల నుంచి క్రిప్టోకోకస్, హిస్టో ప్లాస్మోసిస్ లాంటి శిలీంధ్రాలు, బ్యాక్టీరియా, వైరస్, ప్రొటీన్లు విడుదలవడంతో వీటిని పీల్చడం వల్ల వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వృద్ధులు, పిల్లల్లో అలర్జీలు, శ్వాసకోశ సమస్యలు, మెదడువాపు తదితర వ్యాధులు ప్రబలుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### గణనీయంగా పెరుగుతున్న పావురాలు

నగరంలో రోజురోజుకు పావురాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. భవనాలు, ఆకాశహర్మ్యాలు తదితర ఎత్తైన భారీ నిర్మాణాల్లో పావురాలు గూళ్లు పెట్టుకోవడానికి అనుకూలమైన ప్రదేశాలు. వీటికి సులభంగా దాణా అందుతుండడంతో అటవీ, గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే అర్బన్?లో వీటి సంతతి ఇబ్బడిముబ్బడిగా పెరుగుతోంది. పట్టణాల్లో ఉండే పావురాలు ఏటా ఆరుసార్లు సంతానాన్ని కంటాయి. వీటిని వేటాడే జంతువులు, పక్షులు చాలా తక్కువగా ఉండడంతో నియంత్రణ సహజంగా జరగడం లేదని, దీంతో వీటి సంఖ్య గణనీయంగా పెరుగుతుందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి.

### పావురాలతో సోకే వ్యాధులు

పావురం రెట్టతో 60 రకాల వ్యాధులకు కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటి విసర్జకాలు అంటువ్యాధుల్ని కలగజేసే క్రిములకు వాహకాలుగా పనిచేస్తాయి. వీటి ఈకల్లో ఉండే టిక్స్, మైట్స్, పేలు వంటి సూక్ష్మజీవులు హానిచేస్తాయి.ఒక పావురం ఎగిరినప్పుడు దాని రెక్కలను విప్పడంతో గాలిలో తేలియడే ప్రొటీన్లను విడుదల చేస్తుంది. ఈ ప్రోటీన్లు చాలా రోజుల వరకు గాలిలో ఉంటాయి. మనం గాలితో పాటు వీటిని పీల్చినప్పుడు నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్లి శ్వాస కోశ సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది. అలాగే వీటి ఈకల మీద 'డాండర్' (చుండ్రును పోలిన) అనే పదార్థం ఉంటుంది. ఇవి ఎగిరినప్పుడు గాలిలోకి చేరి, అక్కడున్న వారికి ఎలర్జీలకు కారణమవుతుంది.
ఆయాసం, దగ్గు, ఊపిరితిత్తుల సమస్య ఉన్నవారు వారి పరిసర ప్రాంతాలలో పావురాలు మరింత ప్రమాదకరం.

### పావురాల నియంత్రణ

పక్షులకు సొంతంగా ఆహారం సమకూర్చుకునే లక్షణం ఉంటుంది. కానీ దాన్ని మనమే తగ్గిస్తున్నామని పరిశోధకులు అంటున్నారు. పావురాలకు ఆహారం వేయడం మానేస్తే, అవి జనావాసాల నుంచి దూరంగా వెళతాయని అలాగే, ఇళ్లలోకి రాకుండా తలుపులు, కిటికీలకు నెట్?లు, అపార్టుమెంట్లకు వలలు వేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఇళ్లలో పావురాలు రెట్ట వేస్తే కిటికీలు, పైకప్పుల్ని మాస్క్? ధరించి ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోని అక్కడ క్రిమి సంహారకాలను చల్లాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇళ్లపైన ఉండే వాటర్ ట్యాంకులకు కచ్చితంగా మూతలు పెట్టాలని, అంతేకాకుండా, కబూతర్ ఖానాలను జన సమర్థం ఉండే ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేయాలని చెబుతున్నారు.

### ఎస్ ఆర్ నగర్ ప్రధాన రహదారిపై కబూతర్ ఖానా

నగరంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల్లో ముఖ్యమైన ఎస్ అర్ నగర్ ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా పావురాల ధాన షాపును నిర్వహిస్తు పరోక్షంగా పావురాల సంఖ్యను భారీగా పెంచేస్తున్నారు. ఎస్ ఆర్ నగర్ ప్రధాన రహదారిపై ఉన్న మక్బరా ప్రాంతంలో విచ్చలవిడిగా పావురాలకు ధానా వేస్తుండడంతో రోడ్డు పై వేలకొద్ధి పావురాలు గుమిగూడి ఉండడంతో రోడ్డుపై వెళ్తున్న వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అలాగే ప్రతిరోజు వాహనాల కింద పడి పదుల సంఖ్యలో పావురాలు మృత్యువాత పడుతున్నాయి. ఇదిలావుండగా ఈ ప్రాంతమంతా దుర్గంధభరితమై ఉండడంతో స్థానికులు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ప్రతిరోజు 2-3 క్వింటాళ్ల ధానాను విక్రయిస్తున్నారంటే ఇక్కడి పరిస్థితిని అంచన వేయవచ్చు. ముఖ్యంగా చాతి సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందించే ఆసుపత్రి ముందే శ్వాసకోశ వ్యాధులకు మూలకారణమయే పావురాలకు అక్రమంగా ధానవేసి పెంచి పోషిస్తున్న దళారులపై జీఎచ?ంసి అధికారులు కాని, పోలీసుల సిబ్బంది గానీ ఎందుకు స్పందించడం లేదో అర్థం కాని విషయం. పావురాలకు నాన్ వేయడాన్ని నిషేధించినప్పటికి ఏకంగా ప్రధాన రహదారిపై అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అయితే పావురాలు రోడ్లపై వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలిగించడమే కాక మెట్రో రైల్ కు సంబంధించిన విద్యుత్ వైర్లపై వాలడంతో మెట్రో రైలు పైలెట్లకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పావురాలను ఇక్కడి నుండి ఖాళీ చేయించే చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588